# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM

తెలుగు దినపత్రిక

హైదరాబాద్ మంగళవారం 6 మే 2025

సంపుటి: 15, సంచిక: 28, పేజీలు 8, వెల: 4.00

Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam


## మనోహరాబాద్‌లో పసుపు పరిశ్రమను ప్రారంభించిన అరవింద్



బీఆర్ఎస్, కాంగ్రెస్ ఒకే ఒకే కంపెనీ డ్కెరెక్టర్లు వారు

నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్

2



2

## హైదరాబాద్ చేరుకుంటున్న అందాల భామలు

ఘనంగా స్వాగతిస్తున్న తెలంగాణ ప్రభుత్వం



## అందాల పోటీల భద్రతపై సీఎం సమీక్ష

2

మే10నుంచి 31 వరకు పోటీలపై ప్రత్యేక చర్యలు

చారిత్రక ప్రాంతాల్లో పర్యటించే వారికి సదుపాయాలు

అధికారులను ఆదేశించిన సీఎం రేవంత్ రెడ్డి

# తెలంగాణ రాష్ట్రం దివాలా తీసింది

రూపాయి అప్పుకూడా పుట్టని పరిస్థితి

రాజకీయ ఉచ్చులో సంఘాలు సమిధలు కావద్దు

సమరం కాదు సంయమనం కావాలి

ఉద్యోగ సంఘాల సమ్మె ప్రకటనలపై సీఎం రేవంత్

హైదరాబాద్ మే 5 (నిఘా న్యూస్): ఖజానా అంతంతమాత్రంగానే ఉన్నా ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లిస్తున్నామని, అందుకు ఉద్యోగులు సమరం చేస్తారా అని సిఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. ప్రభుత్వంపై సమరమే అంటూ ఉద్యోగ సంఘాలు ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా సమరం చేస్తారని ప్రశ్నించారు. తనను కోసినా సరే, వచ్చిన ఆదాయానికి మించి ఖర్చు చేయలేనని సీఎం స్పష్టం చేశారు. ఓ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో ఆయన తీవ్ర ఆవేదనతో మాట్లాడారు. ఇక సమరమే అని ఉద్యోగ సంఘాలు ప్రకటిస్తున్నాయి. మీ సమరం తెలంగాణ ప్రజలపైనా, మొదటి తారీఖునే జీతాలు ఇస్తున్నందుకా, కొన్ని రాజకీయ పార్టీలు మాపై ఆరోపణలు చేస్తున్నాయి. ఉచిత విద్యుత్ పేరుతో విద్యుత్ బకాయిలు పెట్టి వెళ్లారు. ప్రభుత్వం అంటే మేం ఒక్కరమే కాదు. మనమంతా కలిస్తేనే ప్రభుత్వం. మనం పాలకులం కాదు.. సేవకులం. ఆర్థిక ఇబ్బందుల్లో ఉంటే సహకరించాల్సిన ఉద్యోగ సంఘాలే సమరం అంటున్నాయి. ప్రజలు కష్టాల్లో ఉంటే అండగా ఉండాల్సిన బాధ్యత ఉద్యోగ సంఘాలపై లేదా, సమస్య ఉంటే చర్చించుకుందాని ఉద్యోగ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా అని రేవంత్ రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని అస్థిరపరచాలని రాజకీయ పార్టీలు కుట్ర చేస్తున్నాయి. వారి కుట్రలో ఉద్యోగ సంఘాలు పావులుగా మారొద్దన్నారు. కొత్త కోరికలతో ధర్నాలు చేస్తే ఉన్న వ్యవస్థ కుప్పకూలుతుంది. ఉద్యోగ సంఘాలు బాధ్యత ..మిగతా 2లో







## జగన్ తప్పు చేస్తే జైల్లో పెట్టండి

ఐపీఎస్ అధికారి పీఎస్సార్ అరెస్ట్ పెద్ద తప్పిదం

అధికారులను ఇలా కేసుల్లో ఇరికించడం సరికాదు

ముంబై నటి జెత్వానీ కేసు అక్కడే తేల్చాలి

మీడియాతో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్

రాజమండ్రి, మే 5 (నిఘా న్యూస్): సీనియర్ ఐపీఎస్ అధికారి పీఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టుపై సీనియర్ రాజకీయ నేత, రాజమండ్రి మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీనియర్ ఐపీఎస్ అధికారి ఆంజనేయులు అరెస్టు చాలా పెద్ద తప్పు అని అభిప్రాయపడ్డారు. రాజమండ్రిలో ఉండవల్లి అరుణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం విజయవాడ జైలుకు వెళ్లి పీఎస్ఆర్ ను కలిసి వచ్చానని వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పీఎస్ఆర్ పై కక్ష సాధిస్తోందని ఆరోపించారు. ముంబై నటి తనను రేప్ చేశారని ఫిర్యాదు ఇచ్చిందని, ముంబైలో ఆ కేసు పరిష్కారం కాకుండా ఆంధ్రప్రదేశ్‌లో విచారణ ఎలా ప్రారంభిస్తారు? అని ప్రశ్నించారు. పీఎస్ఆర్ అరెస్ట్ పోలీస్ శాఖపై చాలా ప్రభావం ..మిగతా 2లో

# యుద్ధ సన్నద్ధతపై... పౌరులకు అవగాహన

## ఎయిర్ రైడ్ హెచ్చరిక సైరన్‌ల పనితీరును పరిశీలన





శత్రు దేశం దాడులను ఎదుర్కోవడంపై ప్రజలకు శిక్షణ


మే 7న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్

అత్యవసర సమయాల్లో స్పందనపై అవగాహన

రాష్ట్రాలకు కేంద్ర హోంశాఖ కీలక ఆదేశాలు జారీ

న్యూఢిల్లీ మే 5 (నిఘా న్యూస్): పాకిస్థాన్‌పై భారత్ ప్రతీకార దాడులు చేయవచ్చనే అంచనాలు నెలకొన్న తరుణంలో కేంద్ర హోంశాఖ రాష్ట్రాలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. పాక్ కూడా ప్రతిదాడికి దిగితే అందుకు ముందుగానే రాష్ట్రాలను సిద్ధం చేస్తోంది. ఈనెల 7న మాక్ డ్రిల్స్ నిర్వహిం చాలని అన్ని రాష్ట్రాలకు కేంద్రం సూచిం చింది. శత్రుదేశం దాడి చేస్తే ఎలా ఎదుర్కొ వాలి అనేదానిపై సన్నద్ధత కార్యక్రమాలు చేపట్టాలని పేర్కొంది. యుద్ధ సన్నద్ధతపై పౌరులకు అవగాహన కల్పించాలని చెప్పింది. ఎయిర్ రైడ్ హెచ్చరిక సైరన్‌ల పనితీరును పరీక్షించాలని ఆదేశించింది. అత్యవసర సమయాల్లో ఎలా స్పందించాలో పౌరులకు తెలపాలని నిర్దేశించింది.





## టీడీపీ అంటేనే జవాబుదారీతనం గల పార్టీ

పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన బాలకృష్ణ

శ్రీ సత్యసాయి జిల్లా మే5 (నిఘా న్యూస్): రాయలసీమ గడ్డ తన అడ్డా అని వైసీపీ నేతలకు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ గట్టి వార్నింగ్ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ అంటూ వైసీపీ నేతలను బాలకృష్ణ హెచ్చరించారు. సోమవారం హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పర్యటించారు. ఈ ..మిగతా 2లో



## ఎన్నికల సమయంలోనే రాజకీయాలు

2

కాగజ్ నగర్ సభలో కేంద్రమంత్రి బండి సంజయ్

## ఇప్పుడిప్పుడే గాడిలో పడుతున్న ఆర్టీసీ



ఉద్యోగ నియమకాలు

కొత్త బస్సుల కొనుగోళ్ల చేశాం

అనేక బకాయిలను కూడా చెల్లించి మేలు చేశాం

ఇప్పుడు సమ్మెతో మళ్లీ వెనక పడేయవద్దు

ఆర్టీసీ కార్మిక సంఘాలకు మంత్రి పొన్నం సూచన

హైదరాబాద్ మే5(నిఘా న్యూస్): కేసీఆర్ ప్రభుత్వంలో ఆర్టీసీని నిర్వీర్యం చేశారని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు. గత పది సంవత్సరాలుగా ఒక్క బస్సు కొనుగోలు చేయలేదని ,ఒక్క ఉద్యోగం కూడా నియామకం చేయలేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో సీసీఎస్, పీఎఫ్ పైసలు వాడుకున్నారని విమర్శించారు. ఇప్పుడిప్పుడే ఆర్టీసి గాడితో ..మిగతా 2లో

## బీఆర్ఎస్‌లో కుటుంబ కలహాలు

హరీష్‌ను అన్ ఫాలో చేసిన కేటీఆర్

వైఎస్ బతికుంటే హరీష్ కాంగ్రెస్‌లో ఉండేవారు

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు



2




## తెలంగాణలో రెండు లక్షల కోట్లతో అభివృద్ధి పనులు

స్మార్ట్ సీటీలు కాదు స్మార్ట్ విలేజ్‌లకు ప్రోత్సాహం

భద్రాద్రి, బాసర, మేడారం ఆధ్యాత్మిక క్షేత్రాలు హైవేతో అనుసంధానం

రోడ్డు కనెక్టివిటీతోనే రాష్ట్రభివృద్ధి సాధ్యం

రూ.3,900 కోట్ల విలువైన పనులకు ప్రారంభం

కాగజ్‌నరగ్ వేదికగా కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

2

## తమిళనాడు మత్స్యకారులకు రక్షణ కల్పించాలి

2

ఇరు దేశాలు ఈ సమస్యపై చర్చించాలి

ఎక్స్‌లో పోస్ట్ చేసిన డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్





ఈనెల 8వ తేదీ గురువారం నాగోల్ లోని శుభం కన్వెన్షన్ లో జరిగే తన కుమారుడు బోరంపేట విశ్వతేజ్ వివాహానికి సీఎం రేవంత్ రెడ్డిని సోమవారం కలిసిన కాంగ్రెస్ నాయకులు బోరంపేట కృష్ణ శుభలేఖ అందజేసి వివాహానికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గడ్డం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

- ఉప్పల్, మే 5 (నిఘా న్యూస్):

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- మదుపల్లి సిపిఐ మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్
- మదుపల్లి సిపిఐ గ్రామ కార్యదర్శిగా జల్లా బ్రహ్మం ఎన్నిక




**మధిర, మే 5 (నిఘా న్యూస్):** భారతదేశంలో మహోజ్జ్వల పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం సీపీఐ శ్రేణులు కృషి చేయాలని ఆ పార్టీ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ శ్రేణులకు పిలుపునిచ్చారు. మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లి గ్రామంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు పెరుమాళ్ళపల్లి ప్రకాశరావు అధ్యక్షతన సీపీఐ గ్రామ శాఖ మహాసభ సోమవారం నిర్వహించారు. ఈ మహాసభకు ముఖ్య అతిథులుగా సిపిఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ హాజరై మాట్లాడుతూ, నిరంతరం కార్మిక, కర్షక, పేద, బడుగు, బలహీన వర్గాల శ్రేయస్సుకోసం అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించి, దోపిడీ లేని వర్గ రహిత సమాజ నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ వందేళ్లుగా పనిచేస్తుందని అన్నారు. దేశ రాజకీయ వ్యవస్థలో ప్రజల కోసం పనిచేసే పార్టీగా సీపీఐ కీర్తించబడుతుందని, దేశం కోసం, దేశంలోని అన్ని వర్గాల ప్రజల కోసం నిరంతరం ఆలోచిస్తు, ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ రక్షణ, మానవ హక్కుల కోసం పోరాడుతున్న పార్టీ సీపీఐ అని కొనియాడారు. దేశంలో పాలకులు ఎందరు మారినా ఒక్క ప్రజల పక్షాన నిలిచే పార్టీగా సీపీఐ కి పేరుందని, అలాంటి పార్టీని బలోపేతం చేసుకోవడం కోసం శ్రేణులంతా పట్టుదలతో కృషి చేయాలన్నారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో సర్పంచులు, ఎంపీటీసీ స్థానాలతో పాటు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎంపీపీ, స్థానాలు గెలుపొందడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని, అందుకు నిత్యం ప్రజల మధ్య ఉండి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించి గత వైభవాన్ని పార్టీకి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మదుపల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శిగా జల్లా బ్రహ్మం ఎన్నిక కాగా, సిపిఐ మడపల్లి గ్రామ శాఖ సహాయ కార్యదర్శిగా అన్నవరపు సత్యనారాయణ, రంగు నాగకృష్ణ ఎన్నికయ్యారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్మల జితేందర్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మందడపు రాణి,సింగ్ నరసింహారావు, సిపిఐ మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, ఎం ఏ.రహీం, పంగా శేషగిరిరావు, తలారి రమేష్, సిపిఐ మదుపల్లి గ్రామ శాఖ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఇల్లందు ఏక్తా హౌస్ టీం సభ్యుడు సయ్యద్ బాబా అక్క ఇటీవల మరణించగా వాళ్ల కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటానని మనోధైర్యం కల్పించిన మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మడత వెంకట్ గౌడ్, ఈ కార్యక్రమంలో వారితో పాటు ఏక్తా హౌస్ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

- ఇల్లందు, మే 5 (నిఘా న్యూస్):

## ఎంపీ దగ్గుమల్లను సన్మానించిన ఏఎంసి చైర్మన్ సుధాకరయ్య



**చంద్రగిరి, మే5 (నిఘా న్యూస్):** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలం పాకాల ఏఎంసీ చైర్మన్ కె.సుధాకరయ్య సోమవారం చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ల ప్రసాద్ రావుని మర్యాద పూర్వకంగా కలిసి శ్యాలువా కప్పి,పూలమాలవేసి సత్కరించారు. పాకాల మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి రావడానికి కృషిచేసిన చిత్తూరు ఎం.పీ దగ్గుమల్ల ప్రసాద్ రావుకి, కటారి హేమలతకు,అలాగే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. కార్యక్రమంలో కాలప్ప, సురేష్, రవి వర్గీయులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్‌తో నిరుపేదలకు ఊరట



### లబ్ధిదారుల చెక్కుల పంపిణీలో దయాకర్ రెడ్డి,మద్దినేని స్వర్ణ కుమారి

**ఖమ్మం, మే 5 (నిఘా న్యూస్):** సీఎం రిలీఫ్ ఫండ్ తో నిరుపేదలకు ఎంతో ఊరట కలుగుతోందని, అనారోగ్యంతో సతమతమవుతూ వైద్యం చేయించు కోవటానికి ఇబ్బంది పడుతున్న ఎన్నో కుటుంబాలకు ఆర్థిక చేయూత కలుగుతోందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంపు కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని స్వర్ణ కుమారి పేర్కొన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ లబ్ధిదారుల చెక్కుల పంపిణీ కార్యక్రమం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో సోమవారం జరిగింది. 113మంది లబ్దిదారులకు సుమారు రూ. 40లక్షల విలువ చేసే చెక్కులను అందించారు. ఈ సందర్భంగా చెక్కుల పంపిణీ అనంతరం ఆయన మాట్లాడుతూ మంత్రి పొంగులేటి సిఫారసుతో నియోజకవర్గానికి చెందిన అనేక మంది సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు అనతి కాలంలోనే చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఆయన నేతృత్వంలో పాలేరు నియోజకవర్గం కొత్త పుంతలు తొక్కుందని అభివర్ణించారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చేందుకు మంత్రి పొంగులేటి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. అందులో భాగంగానే ఇప్పటికే దాదాపుగా అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల ఏర్పాటుతో పాటు విద్యుత్ సమస్య లేకుండా చూడటం, చెక్ డ్యాంలను ఏర్పాటు చేయించడం మొదలగు అనేక అభివృద్ధి కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు.

## ఆర్టీసీ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, మే 5 (నిఘా న్యూస్):** సోమవారం ఇల్లందు ఆర్టీసీ డిపోలో నూతన బస్ సర్వీస్ లను ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ రెండు బస్సు సర్వీసులు ఓబస్సుకొత్తగూడెం పాల్వంచ మీదుగా మణుగూరు మరో బస్సు కొత్తగూడెం మీదుగా సత్తుపల్లి వరకు నడపనున్నారు. అనంతరం ఆర్టీసీ బస్సులో కొంత దూరం ఎమ్మెల్యే ప్రయాణించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆర్టీసీ అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా నిత్యం పర్యవేక్షించాలని అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే ని ఆర్టీసీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిపో మేనేజర్, డిపో కంట్రోలర్, ఆర్టీసీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, పట్టణ కాంగ్రెస్ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, మండల నాయకులు, యువజన నాయకులు, ఐ ఎన్ టి సి నాయకులు, యువజన విభాగం, మహిళా కమిటీ, తదితరులు పాల్గొన్నారు.

## షెడ్యూలు కులాల పరిరక్షణ సంఘం అధ్యక్షులుగా కట్ట



**హబ్సిగూడ, మే 5(నిఘా న్యూస్):** షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శేఖర్ మాస ఆధ్వర్యంలో జాతీయ నాయకులు రాజు ముఖ్య అతిథులుగా పాల్గొన్న కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం షెడ్యూల్ కులాల హక్కుల పరిరక్షణ సంఘం ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడుగా కట్ట భాస్కర్ రావును నియమిస్తూ నియామక పత్రాన్ని లోయర్ ట్యాంక్ బండ్ అంబేద్కర్ భవన్‌లో రాజు అందజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కట్టా భాస్కరరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి హబ్సిగూడ డివిజన్ అధ్యక్షుడిగా నియమించిన మేడ్చల్ జిల్లా షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు మాస శేఖర్, జాతీయ నాయకులు రాజుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సంఘం ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నవీన్, సుమన్, సత్యనారాయణ,సుధాకర్, రాంబాబు, సందీప్, భూషణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణ పథకాలు సాధించిన మ్యాచ్ పాయింట్ క్రీడాకారులు




**హైదరాబాద్, మే 5 (నిఘా న్యూస్):** హైదరాబాద్ మణికొండ కేంద్రంగా పనిచేస్తున్న మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ క్రీడాకారులు మరోసారి సత్తా చాటారు. తెలంగాణ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఓపెన్ అండర్ 13, అండర్ 15 పోటీల్లోనూ విజయకేతనం ఎగురవేశారు. పీజేఆర్ జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఈ పోటీల్లో దాదాపు 400 మందికిపైగా క్రీడాకారులు పాల్గొన్నారు. నాగిరెడ్డి సాహితిశ్రీ, శౌర్య తేజ్ బొడిగపు జోడి అండర్ 15 మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో స్వర్ణ పతకాన్ని సాధించారు. ఈ జోడీ ఫైనల్స్ లో సిద్ధార్థ్ సాయి, దివ్య జోడిపై 15/11,15/09 తో గెలుపొందారు. అలాగే నాగిరెడ్డి సాహితి శ్రీ అండర్ 15 గర్ల్స్ సింగిల్స్ ఫైనల్ లో శృతి చేతిలో 15/13,15/12 తో పోరాడినప్పటికీ ఫలితం దక్కలేదు. దీంతో సిల్వర్ మెడల్ తో సరిపెట్టుకోక తప్పలేదు. అలాగే అండర్ 13 బాయ్స్ డబుల్స్ ఫైనల్స్ విభాగంలో మ్యాచ్ పాయింట్ అకాడమీ క్రీడాకారులు జునుగు అభిషేక్, ఆది రుత్విక్ ల జోడి దీపక్ నాయుడు, చరణ్ తేజ్ ఆకుల జోడిపై అద్భుతమైన ఆటతో 15/07,15/13 వరుస సెట్ల లో గెలుపొంది గోల్డ్ మెడల్ గెలుచుకున్నారు. ఈ టోర్నమెంటులో పాల్గొన్న మూడు ఈవెంట్లలో మూడు పతకాలను సాధించిన మ్యాచ్ పాయింట్ క్రీడాకారులను ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ డబుల్స్ ప్లేయర్ సుమిత్ రెడ్డి శాలువా కప్పి సత్కరించారు, ట్రోఫీలతో పాటు సర్టిఫికెట్, నగదు బహుమతులను అందజేశారు. మ్యాచ్ పాయింట్ అధినేత, హెడ్ కోచ్ వేణు ముప్పాల మాట్లాడుతూ మ్యాచ్ పాయింట్ సంస్థ నుండి పాల్గొన్న అందరికి పతకాలు రావడం తనకు ఎంతో సంతోషం కలిగించిందన్నారు. అంతర్జాతీయ కోచ్ జేబీఎస్ విద్యాధర్, బీవీఎస్‌కే లింగేశ్వర రావు కోచింగ్ వల్లనే సాధ్యమయ్యిందన్నారు.

## సమరసత బాలవికాస్ కేంద్రాల వార్షికోత్సవం

### ముఖ్య అతిథిగా హాజరైన ముక్కా వరలక్ష్మి



**ఓబులవారిపల్లి, మే 5 (నిఘా న్యూస్):** ఓబుల వారిపల్లి మండలం, ముక్కావారిపల్లిలోని సమరసత ఫౌండేషన్ వారి సమరసత బాలవికాస్ కేంద్రాల వార్షికోత్సవం సందర్భంగా ముక్కావారిపల్లి టీటీడీ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్, కూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముక్కా వరలక్ష్మి మాట్లాడుతూ పిల్లలు దేశ భవిష్యత్తుకు మూలధనం. వారికి ఉత్తమమైన విద్య, మంచిన విలువలు కలిగిన ఆచరణాత్మక విద్యా పద్ధతులు అవసరం. ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వారు సమగ్రంగా అభివృద్ధి చెందాలి. ఇలాంటి సంస్థలు పిల్లల శారీరక, మానసిక అభివృద్ధికి దోహదపడతాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సమరసత ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలను ఆమె అభినందించారు. పిల్లలకు విద్య, వినోదం, సంస్కారం అన్నీ సమపాళ్లలో అందించాలనే దృక్పథంతో కొనసాగుతున్న ఈ సంస్థకు మరింత సహకారం అందేలా చూస్తామని ఆమె హామీ ఇచ్చారు.

## మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం

### పెళ్లిరోజు సందర్భంగా వృధా ఖర్చు చేయకుండా నిరుపేదలకు అన్నదానం



**లోకేశ్వరం, మే 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రానికి చెందిన లక్కంపల్లి సుప్రియ, శ్రీనివాసరావు, 24వ పెళ్లిరోజు సందర్భంగా వృధా ఖర్చులు చేయకుండా మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఎం ఆంజనేయులు మాట్లాడుతూ భైంసా చుట్టుపక్కల ప్రాంతాల కార్మికులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సందర్భంగా నిరుపేదల ఆకలి బాధ తీర్చడానికి వారి కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహించారని అన్ని దానాలకన్నా అన్నదానం గొప్పదని ఈ కార్యక్రమంలో సుమారుగా 100 మందికి పైగా అన్నదానం చేసామని ఆయన అన్నారు. తమ ఆకలి బాధ తీర్చేందుకు ముందుకొచ్చిన ఆ కుటుంబ సభ్యులకు ఇటుక బటిలో పనిచేస్తున్న కార్మికులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మా అమ్మ నాన్న ఫౌండేషన్ వ్యవస్థాపకులు వారి టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సమమస్యలపై కార్మికుల ధర్నా



**మొవ్వ, మే 5( నిఘా న్యూస్):** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ పిలుపులో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం మొవ్వ మండల కమిటీ ఆధ్వర్యంలో మొవ్వ ఎంపీడీవో కార్యాలయం వద్ద సోమవారంధర్నా నిర్వహించి ఈవో ప్రసాద్ గారికి వినతిపత్రం అందజేయటం జరిగినది. ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న అందరికీ, అన్ని గ్రూపులకు కులాలకు అతీతంగా వంద రోజులు పని కల్పించాలని, పెండింగ్ బకాయిలు విడుదల చేయాలని, పని ప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని, వేసవి కాలంలో శ్రామికులకు సమ్మర్ అలవెన్సులు పునరుద్ధరించాలని, గ్రూపుకు 20 మంది చొప్పున మెట్ల వ్యవస్థను ఉంచాలని, 20 గ్రూపులు దాటిన గ్రామాలలో మరొక ఫీల్డ్ అసిస్టెంట్ పోస్టును కల్పించాలని , ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పథకంలో ప్రారంభంలో ఉన్న జంగిల్ క్లియరెన్స్, కచ్చా డ్రైనేజీ పూడిక తీయడం, స్మశానాల అభివృద్ధి చేయటం, తదితర పనులను పునరుద్ధరించి అదనపు పని దినాలను పెంచాలని కోరుతూ, పార్లమెంట్ కమిటీ ఆమోదించిన సిఫారసులు అమలు చేయాలని, కనీస వేతనం 600 రూపాయలు, 200 రోజులకు పని దినాలు పెంచాలని, నినాదాలతో ధర్నా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శీలం నారాయణరావు, మండల నాయకులు కొడాలి కరుణాకర్ రావు, శ్రీనివాసరావు, పి వెంకటేశ్వరరావు, శీలం బాబురావు, అనిల్ బాబు తో పాటు వివిధ గ్రామాల నుండి వచ్చిన గ్రామీణ శ్రామికులు వెంకటేశ్వరమ్మ ,లింగమ నేని వెంకటేశ్వరరావు, లాజర్, శ్రీ రావమ్మ ,సుభాషిని, దుర్గారావు, ఆదినారాయణ, రామకృష్ణ, చంద్ర కుమారి, బాలమ్మ, రజిని, వజ్రమ్మ వీరబాబు, రాజులపాటి వెంకటేశ్వరరావు, సిఐటియు మండల కార్యదర్శి కాకి రాజశేఖర్, కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పాటు అందించండి

### ఎమ్మెల్యేను కోరిన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత



**శంషాబాద్, మే 5 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ జన్మదినం ను పురస్కరించుకుని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దుర్గ లత ఎమ్మెల్యే ను కలిసి పూల బోకెను అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసుపత్రి అభివృద్ధిని తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యేను కోరడం జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

## యువ వికాస పథకానికి...
## సిబిల్ స్కోర్ విధానాన్ని ఎత్తివేయాలి

**లింకేజ్ లేకుండా రుణాలు ఇవ్వాలి**

**డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేందర్**



**హనుమకొండ, మే 5 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన రాజీవ్ యువ వికాస పథకాన్ని సిబిల్ స్కోరు ఆధారంగా అమలు చేయడం వలన అసలు లబ్ధి పొందాల్సిన పేద దళిత కుటుంబాలకు ఇది అందని ద్రాక్షగా మారుతుందని, సిబిల్ స్కోర్ విధానాన్ని ఎత్తివేసి,బ్యాంక్ లింకెజ్ లేకుండా రుణాలు అందివ్వాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఇప్పటికే బ్యాంకు బాధితులుగా మారిన ఎంతో మంది దళిత పేద కుటుంబాలు గతంలో తీసుకున్న లోన్లు, వాటికి సంబంధించిన చెల్లింపులు కట్టని కారణంగా వారి సిబిల్ స్కోర్ దెబ్బ తినడం జరిగిందని,ఇప్పుడు అదే సాకుగా చూపిస్తూ సిబిల్ స్కోర్‌ను రాజీవ్ యువ వికాస పథకానికి అర్హతగా మారుస్తే, దాదాపు 40 శాతం దరఖాస్తులు తిరస్కరణకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రాజీవ్ యువ వికాస్ పథకానికి 16.25 లక్షల మంది దరఖాస్తు చేసిన నేపథ్యంలో, ఇంత పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని కోల్పోవడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. పథకం కింద నిధులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయబడతాయి కాబట్టి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే బ్యాంకు అధికారులతో చర్చించి, సిబిల్ స్కోరు వంటి విధానాలకు స్వస్తి పలికే విధంగా పునరాలోచన చేయాలని చుంచు రాజేందర్ విజ్ఞప్తి చేశారు.

## లారీ ఢీ కొని వ్యక్తి దుర్మరణం




**ఉప్పల్, మే 5 (నిఘా న్యూస్):** గుర్తు తెలియని ఓ లారీ ఢీకొట్టిన ఘటనలో వ్యక్తి దుర్మరణం పాలైన సంఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై కోటేశ్వరరావు తెలిపిన వివరాలు ప్రకారం సూర్యాపేట జిల్లా కోదాడ గ్రామానికి చెందిన తుమాటి గోపికృష్ణారెడ్డి (27) హాస్టల్ నిర్వహిస్తూ అన్నోజిగూడ ప్రేమలత అపార్ట్మెంట్‌లో నివసిస్తున్నాడు. సోమవారం తెల్లవారుజామున ఒకటిన్నర గంటల సమయంలో గోపికృష్ణారెడ్డి తన టు వీలర్ పై చైతన్యపురి నుండి అన్నోజిగూడకు వెళ్తూ నాగోల్ మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 819 వద్ద యూటర్న్ తీసుకుంటూ ఉండగా ఉప్పల్ నుంచి నాగోల్ కు వెళ్లే గుర్తు తెలియని లారీ అతి వేగంగా వచ్చి అతన్ని ఢీకొట్టగా కింద పడిపోయాడు. లారీ అతన్ని 10 మీటర్ల వరకు ఈడ్చుకుంటూ తొక్కించుకుంటూ వెళ్లడంతో శరీరం పూర్తిగా నిజ్జునుజై అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మృతి చెందిన గోపికృష్ణారెడ్డికి రెండు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని లారీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## పోలీసు జాగిలాలతో విస్తృత తనిఖీలు



**నారాయణపేట, మే 5 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో నార్కోటిక్స్ స్నైపర్ పోలీసు జాగిలంతో పలు ప్రదేశాలలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. గంజాయి మత్తు పదార్థాల నిర్మూలన గురించి, అక్రమ రవాణా జరగకుండా కోస్గి పట్టణంలో పకడ్బందీగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా కిరాణా షాపులలో, అనుమానంగా ఉన్న పంట పొలాల్లో, పన్ షాప్ లలో తనిఖీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రజలు, ఎవరైనా గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వినియోగిస్తున్న లేదా రవాణా చేసిన, సరఫరా చేసిన వెంటనే డయల్ 100 కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుతది అని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్గి కానిస్టేబుల్ విజయ్ కుమార్ నార్కోటిక్స్ స్నైపర్ డాగ్ విక్కి, డాగ్ హ్యాండ్లర్ పరమేష్ పాల్గొన్నారు.

## యుపిఎస్ పాఠశాలో ప్రతిభా పోటీలు



**మోత్కూరు, మే 5 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యని పెంచడం కోసం ఎన్నో వినూత్న కార్యక్రమాలు చేపడుతున్నామని, అందులో భాగంగా నాలుగు మండలాల పరిధిలో ప్రతిభ పోటీలు నిర్వహించమని పాలడుగు యుపిఎస్ ప్రధానోపాధ్యాయులు వై.కమలాకర్ రెడ్డి అన్నారు. సోమవారం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి మాట్లాడారు. మోత్కూరు, వలిగొండ, అడ్డగూడూరు,ఆత్మకూరు మండలాల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యార్థుల కోసం చెస్సు, క్యారమ్స్, డ్యాన్సు, డ్రాయింగ్ పోటీలను నిర్వహించామని అన్నారు.ఇందులో 52 మంది విద్యార్థులు పాల్గొన్నగా, పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు నగదు బహుమతి కూడా అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల విద్యాధికారి బి.యాది రెడ్డి,అరుణ, ఉపాధ్యాయులు వెంకటగిరి, విజయ, ప్రశాంతి, రాములు, రశ్మిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కేకే చొరవతో స్వర్ణకారుల దీక్ష విరమణ

**మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య**



**ముస్తాబాద్, మే 5(నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో జగదాంబ జ్యువెలరీ మాల్ కు అనుమతి ఇవ్వొద్దని స్వర్ణకారుల సంఘం మండల అధ్యక్షుడు చింతోజు బాలయ్య ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపట్టి 12వ రోజుకు చేరుకుంది.సోమవారం సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి స్వర్ణకారుల దీక్షలో పాల్గొని సంపూర్ణ మద్దతు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులవృత్తుల పొట్ట మీద కొట్టే కార్పోరేట్ స్థాయి జువెలరీ షాపు కు అనుమతి ఇవ్వద్దని ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో స్వర్ణకారులు చేస్తున్న నిరసన దీక్షకు మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. పెళ్లిళ్లకు పండగలకు,నగలు తయారు చేయడంతో పాటు స్వర్ణకారుల దీవెనలు కూడా ఉంటాయని తెలిపారు. రాజ్యాంగబద్ధంగా మనదేశంలో ఎవరు ఎక్కడైనా వ్యాపారం చేసుకునే స్వేచ్ఛ ఉంది కాని, ఇక్కడ ఉన్న వారి పొట్ట మీద కొట్టే పని చేయకూడదన్నారు. న్యాయ బద్ధమైన మీ డిమాండ్ వలన రాష్ట్రంలో ఉన్న స్వర్ణకారులు అందరికీ మేలు జరుగుతుందని, నాకున్న పరిధిలో సంబంధిత అధికారులతో మాట్లాడి మీకు న్యాయం జరిగే విధంగా చూస్తానని వెల్లడించారు.ఈ రోజు నిరసన దీక్ష విరమించాలని కేకే కోరారు. తదుపరి బాలయ్య మాట్లాడుతూఈ మాల్ ప్రారంభమైతే మా కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.కావున దయచేసి అధికారులు రాజకీయ నాయకులు మాకు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.గత ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తూ కుల వృత్తులు చేసే వారిని ఆదుకుంటామని భరోసా కల్పించి మాట తప్పిందన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఉపాధి కల్పించి ఆదుకోవాలని పేర్కొన్నారు.కేకే చొరవతో నిరసన దీక్షను విరమిస్తున్నట్టు తెలియజేశారు. తదుపరి కార్యాచరణ త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొని మద్దతు తెలిపారు. కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గజ్జల రాజు,మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, ఏం సి చైర్మన్ తలారి రాణి, స్వర్ణకారుల సంఘం పట్టణ శ్రీనివాస్, సంతోష్, భాస్కర్, అమర్, రవి బ్రహ్మం, ఈశ్వరయ్య, రాజు, నవీన్, జగన్నాథం, సత్యనారాయణ, శ్రీనివాస్, హనుమయ్య, రమణ తదితరులు ఓం విశ్వకర్మ ఛానల్ ఎండీ నర్సింహా చారి, సత్యం, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# పాకిస్తాన్ దేశస్థులను బహిష్కరించాలి





**పోలీసులు, ఎమ్మార్వో కు బిజెపి నాయకుల వినతి పత్రం**

**లోకేశ్వరం, మే 5(నిఘా న్యూస్):** పహాల్గంలోని టెర్రరిస్టులు అమాయక హిందువులను కాల్చి చంపడంలో పాకిస్తాన్ హస్తం ఉందని భారత దేశంలో ఉన్న పాకిస్థానీయులందరినీ వెంటనే బహిష్కరించాలని కోరుతూ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నేడు భారతీయ జనతా పార్టీ లోకేశ్వరం మండల బిజెపి అధ్యక్షులు మాజీ సర్పంచ్ సాయన్న, ఆధ్వర్యంలో లోకేశ్వరం తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో మోతీరాంకు స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై జి అశోక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని మోదీ ఆదేశించిన విధంగా బిజెపి పాలిత రాష్ట్రాలలో ఇప్పటికే దేశద్రోహులను గుర్తించి వారిని దేశం విడిచి పోయేలా చర్యలు తీసుకున్నారు. మన రాష్ట్రంలో కూడా వివిధ పట్టణాలలో గ్రామాలలో నివసిస్తున్న దేశ ద్రోహులను గుర్తించి వెంటనే వారిని మన దేశం నుంచి తరిమివేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ముధోల్ అసెంబ్లీ జాయింట్ కన్వీనర్ సుమన్ కుమార్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ చిన్నారావు, జిల్లా కార్యదర్శి నల్ల రమేష్, మండల ప్రధాన కార్యదర్శులు ఓడ్నాల మురళి, కొండాపురం రాజశేఖర్,మండల ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి,విలాస్, గోడిసెల సంతోష్ గౌడ్,మండల కార్యదర్శి గన్ను వెంకటరెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షుడు సాయినాథ్ పటేల్,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కైరి శ్రీకాంత్ గౌడ్,కిష్టాపూర్ బిజెపి గ్రామ అధ్యక్షుడు కైరి మహేష్ గౌడ్,బిజెపి కార్యకర్తలు నాయకులు తదితరులు ఉన్నారు.

# వలసల నివారణకు పరిశ్రమలను ప్రోత్సహించాలి

**సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం**




**నారాయణఖేడ్, మే 5 (నిఘా న్యూస్):** నారాయణఖేడ్ నియోజక వర్గంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి వలసలు నివారించాలని సిపిఐ పార్టీ ఎమ్మెల్సీ నెలికంటి సత్యం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తమకు పూర్తి నమ్మకం ఉందని తెలిపారు. సింగూరు జలాలు నారాయణఖేడ్ నియోజకవర్గానికి సాగుకు త్రాగుకు ఇవ్వాలని తెలిపారు. ఖేడ్ నియోజకవర్గాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాలలో అభివృద్ధిలో వెనుకకు నెట్టేసిందని తెలిపారు. నారాయణఖేడ్ లో ఆగస్టు 3న సిపిఐ పార్టీ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలలో ప్రధాన ఎజెండాగా నియోజకవర్గంలో పరిశ్రమల స్థాపన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈటి నరసింహ ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసుఫ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్, సహాయ కార్యదర్శి ఆనంద్ కార్యవర్గ సభ్యులు రెహమాన్ దత్తు రెడ్డి చిరంజీవి,అశోక్, పుప్పాల అశోక్ ఇసాక్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## పటాన్చెరులో ఫ్లై ఓవర్ నిర్మించండి

**కేంద్ర మంత్రికి విన్నవించిన ఎమ్మెల్యే జిఎంఆర్**



**పటాన్‌చెరు, మే 5 (నిఘా న్యూస్):** జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పటాన్చెరు పట్టణంలో వ్యాపారస్తులకు, స్థానికులకు నష్టం వాటిల్లకుండా ఫ్లై ఓవర్ నిర్మించాలని కోరుతూ కేంద్ర రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కి పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి వినతిపత్రం అందించారు. బిహెచ్ఇఎల్ వద్దా 136 కోట్లతో నూతనంగా నిర్మించిన బీహెచ్ఈఎల్ - లింగంపల్లి నూతన ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన కేంద్ర మంత్రి గడ్కరీ నీ ఎమ్మెల్యే జిఎంఆర్ కలిశారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి విస్తరణమూలంగా పటాన్చెరు పట్టణంలో ఎదురయ్యే ఇబ్బందులను వినతి పత్రంలో కేంద్ర మంత్రికి అందించారు. ప్రధానంగా విస్తరణ మూలంగా పటాన్చెరువు పట్టణంలో వ్యాపార సంస్థలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ప్రధాన వ్యాపార కేంద్రాలతో పాటు, ప్రభుత్వ కార్యాలయాలు సైతం విస్తరణ మూలంగా కూల్చివేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు. సానుకూలంగా స్పందించే సమస్యను పరిష్కరించాలని కోరారు.

# జీలుగుమిల్లిలో హడలెత్తిస్తున్న మైనర్ల డ్రైవింగ్

**పోలీసులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికుల విజ్ఞప్తి**




**జీలుగుమిల్లి, మే 5 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో మైనర్లు అడ్డు అదుపు లేకుండా డ్రైవింగ్ చేస్తూ తోటి ప్రయాణికులను, స్థానికులను హడలెత్తి స్తున్నారు. డ్రైవింగ్ పై సరైన అవగాహన నైపుణ్యం లేకపోవడం. తల్లిదండ్రుల క్రమశిక్షణ లేక అపరిమితమైన వేగంతో దూసుకెళ్తూ చివరకు వాహనాలను అదుపు చేయలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇలా అధిక వేగంతో వాహనాలు నడుపుతూ రోడ్డుపై వెలుతున్న వాహన దారులను, నడిచి వెళ్లుతున్న వారి ప్రాణాలు తీయడమే కాకుండా మైనర్లు కూడా మృత్యువాత పడుతున్నారు. పిల్లలపై సరైనా క్రమ శిక్షణ తీసుకోకపోవడం, అలాగే చట్ట పరంగా చర్యలు తీసుకోకపోవడంతో వారికి అడ్డే లేకపోతుంది. మోటార్ వాహనాల చట్టంలోని సెక్షన్ 181 ప్రకారం లైసెన్స్ లేకుండా మైనర్లు డ్రైవింగ్ చేయడం నేరం. అలాగే సెక్షన్ 199 ఏ ప్రకారం మగవారు లేదా ఆడవాళ్లు మోటార్ వాహనాల నేరానికి పాల్పడితే తల్లిదండ్రులు లేదా సంరక్షకులు వారు చేసిన నేరానికి శిక్ష అనుభవించవలసి ఉంటుంది. మండల కేద్రంలో మైనర్లకు అడ్డే లేదు. తల్లిదండ్రులు చెప్పకపోవడం చూప్పిన వారి మాట వినకుండా ప్రధాన రహదరులు, గ్రామలలో విపరీతమైన వేగంతో అధిక శబ్దాలు చేసే సైలెన్సర్లు గల వాహనాలతో రై....రై.. మంటూ చక్కర్లు కొడుతున్నారు. ఇదంతా చూస్తున్న మట్లాడలేని పరిస్థితి, పొలిస్ అధికారులు ఈ మైనర్ డ్రైవర్ లపై సరైనా చర్యలు తీసుకోక పోవడం వల్ల ఈ మైనర్ డ్రైవర్ లకు అడ్డే లేకుండా పోయింది. అనేక మంది ప్రాణాలను కోల్పోవడం జరిగిందని ప్రాణాలు కోల్పోయిన మైనర్ తల్లి దండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలోని ప్రధాన రహదారులపై అతి వేగంగా వాహనాలను నడుపుతున్న మైనర్లను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలని వారి తల్లి దండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి మైనర్ వాహనాలకు బ్రేక్ వేసేలా అధికారులు తొరలోనే కార్యచరణచేపట్టాలని స్థానికులు విజ్ఞప్తి చేశారు.

## ఇల్లందు ప్రెస్ క్లబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**ఇల్లందు, మే 5 (నిఘా న్యూస్):** ఇల్లందు పట్టణంలోని బుగ్గ వాగు సెంటర్ సమీపంలో ఇల్లందు ప్రజా ప్రశ్నించే గొంతుక ప్రెస్ క్లబ్ ను సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో జరిగే సంఘటనలను ప్రజలకు తెలియపరిచే బాధ్యత జర్నలిస్టులపై ఉందని. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తూ సమాజంలో పనిచేయాలని ఇల్లందు ఎమ్మెల్యే జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వంలో జర్నలిస్టులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ఫలాలు తప్పకుండా అందుతాయని అన్నారు. నిజాన్ని నిర్భయంగా వెలికి తీసే జర్నలిస్టులకు ఎప్పుడు తమ మద్దతు ఉంటుందని ఆయన అన్నారు.ప్రజల సమస్యలు పరిష్కారానికి మంచి వేదికను ఏర్పాటు చేయడం శుభసూచకం అన్నారు. అనంతరం ఎమ్మెల్యేని ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సిఐ బత్తుల సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు మడుగు సాంబమూర్తి, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్, గౌరవ అధ్యక్షుడు పసుమర్తి లక్ష్మణరావు ,ప్రధాన కార్యదర్శి శ్రీనివాసచారి ఉపాధ్యక్షుడు నటరాజ్, కోశాధికారి కాపు సురేష్ బాబు, ప్రచార కార్యదర్శి సలీం కార్యదర్శిలు జహిరాభి, రాజశేఖర్, రాంబాబు ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు

**ట్రైనీ ఐపీఎస్ కొట్టే రిత్విక్ సాయి**



**మధిర, మే 5(నిఘా న్యూస్):** నేరాల నియంత్రణకే మధిర పట్టణంలో 44 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ట్రైనీ ఐపీఎస్ మధిర ఎస్ హెచ్ ఓ కొట్టే రిత్విక్ సాయి తెలిపారు.సోమవారం మధిర టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,పట్టణంలో నేరాల నియంత్రణ కోసం సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. పట్టణంలో బస్టాండ్, రైల్వేటేషన్, ఆర్వి కాంప్లెక్స్ ట్యాంక్ బండ్, శాంతి థియేటర్, వైయస్సార్ సర్కిల్, రెడ్డి గార్డెన్, అంబేద్కర్ సెంటర్, రాయపట్నం సెంటర్, లడక బజారు, ఆత్కూర్ సర్కిల్, నందిగామ క్రాస్ రోడ్, శివాలయం రోడ్డు ప్రధాన రోడ్డు మార్గాల్లో కెమెరాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.దొంగతనాలు, ర్యాష్ డ్రైవింగ్, యాక్సిడెంట్ కేసుల్లో కీలకంగా సీసీ కెమెరాలు సాయపడనున్నట్లు చెప్పారు.సీపీ సునీల్ దత్, జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీజ ప్రత్యేక చొరవతో మున్సిపాలిటీ నిధులు రూ.4.30 లక్షలతో ఈ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. కొత్త టెక్నాలజీ కలిగిన ఏ ఎన్ పి ఆర్ కెమెరాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో మధిర సీఐ డి.మధు. ఎస్ఐ చంద్రశేఖరరావు, ఏఎస్ఐ లచ్చు, ట్రైనీ ఎస్ఐ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశాయిపేటలో కాంగ్రెస్ రాజ్యాంగ పరిరక్షణ యాత్ర



**వరంగల్, మే 5 (నిఘా న్యూస్):** దేశాయిపేట బొడ్రాయి నుండి 80 ఫీట్ రోడ్ వరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కొండా దంపతుల ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీలో పాల్గొన్న యువ నాయకుడు గోపాల నవీన్ రాజు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొని భారీ ర్యాలీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 13 డివిజన్ కార్పొరేటర్ సురేష్ జోషి డివిజన్ అధ్యక్షుడు బోట్ల ప్రసాద్, దాసరి రాజశేఖర్, నేత బొట్ల నితిన్, క్యాతం శ్రీనివాస్, గిన్నారం రాజు, చిప్ప వెంకటేశ్వర్లు బాసాని కరుణాకర్, కుమ్మరి పూర్ణ, ధార సునీత, బర్ల రజిత, జన్ను నూతన్, జన్ను అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల ఆలస్యంపై కమిషనర్‌కు ఫిర్యాదు

**బీజేపీ క్లస్టర్ 2 అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి**



**బాలాపూర్, మే 5 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో కొన్ని డివిజన్లలో మాత్రమే పనులు కొనసాగుతున్నాయని, మరికొన్ని డివిజన్లలో అభివృద్ధి పనులలో ఆలస్యం జరుగుతున్నాయనీ బీజేపీ క్లస్టర్ 2 అధ్యక్షులు రామిడి వీరకర్ణ రెడ్డి కమీషనర్ సరస్వతి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొన్ని పనులకు టెండర్ పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు పనులు పూర్తి కాలేదనీ, కొన్ని టెండర్ పూర్తి అయిన పనులు చేయడం లేదని అన్నారు. సదరు కాంట్రాక్టర్లను విచారించగా అధికారులు పేపర్ వర్క్ చేయట్లేదని అధికారులపై నెపం నెట్టుతున్నారని అన్నారు. గతంలో పాలకవర్గం సమావేశంలో పనులు తీర్మానించినా, కొన్ని ఇప్పటివరకు టెండర్ ప్రాసెస్ కాలేదు, దీనిపైన కమిషనర్ త్వరలో చర్యలు తీసుకొని వెంటనే అభివృద్ధి పనులను కాంట్రాక్టర్లతో చేయించాలని కోరారు.

# కష్టజీవులను ఐక్యం చేసిన కార్ల్ "మార్క్స్" సిద్ధాంతం



- మార్క్సిజమే ప్రపంచ మానవాళికి దిక్సూచి
- అన్యాయం, అవినతి, దోపిడి నిర్మూళన మార్క్సిజంతోనే సాధ్యం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని
- సిపిఐ, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కార్ల్ మర్క్స్ 207వ జయంతి

**కొత్తగూడెం, మే 5(నిఘా న్యూస్):** పెట్టుబడి దారులకు సాగిస్తున్న దోపిడికి వ్యతిరేకంగా కార్మికులు,కష్టజీవులను ఏకం చేసే సిద్ధాంతాన్ని రూపకల్పన చేసి,మానవ శ్రమకు విలువ చేకూర్చిన మహామేధావి కార్ల్ మర్క్స్ అని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. మార్క్ 207వ జయంతిని పురస్కరించుకొని శేషగిరిభవన్లో సోమవారం మార్క్స్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ మానవ శ్రమకు విలువ లేని పరిస్థితుల్లో శ్రమైక జీవులకు పని గంటలు, శ్రమకు తగిన వేతనం కోసం ఆయన చేసిన కృషి ప్రపంచ కార్మిక వర్గానికి తోడ్పాటును అందించిందన్నారు. సమాజ చరిత్ర అంతా వర్గపోరుతోనే ముడిపడి ఉంటుందని, ఈ వర్గపోరే అంతిమ విజయం సాధిస్తుందని చెప్పిన మహా మేదావి, మానవతావాది మార్క్స్ అని కొనియాడారు. మార్క్సిజం ప్రపంచ మానవాలికి దిక్సూచి వంటిదని, అన్యాయం, దోపిడి, అవినీతి నిర్మూలించ బడాలంటే మార్క్సిజానికి అనుగుణంగా ప్రజలు నడుచుకోవాలని సూచించారు. కమ్యూనిస్టు పార్టీలకు కలం చెల్లిందన్న వారికి చైనా విప్లవం సరైన సమాధానం చెప్పిందని, చైనా, క్యూబా, వియత్నాం వంటి దేశాలు సోసిలిస్టు మార్గంలో ముందుకు పోతున్నాయన్నారు.

కమ్యూనిస్టు సిద్ధాంత కర్తగా ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిన మార్క్స్ అడుగుజాడల్లో నేటితరం కమ్యూనిస్టులు డుచుకోవాలని, తద్వారా కమ్యూనిజాన్ని మరింతగా విస్తరింపచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరిమి రాజ్ కుమార్,జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు,సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, నూనావత్ గోవిందు, గుత్తుల శ్రీనివాస్, దారా శ్రీనివాస్, గౌనె మని, సురేష్, లక్ష్మీనారాయణ ధనలక్ష్మి, దార లక్ష్మి, అక్తర్, శాంతి తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడుదాం

**సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి**



**వలిగొండ, మే 5 (నిఘా న్యూస్):** వలిగొండ మండలం సంగెం గ్రామంలో దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న నరేంద్ర మోదీ బిజెపి పాలనపై 'మే డే' అమరవీరుల స్ఫూర్తితో పోరాడుదామని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని సంగెం గ్రామంలో మే డే పురస్కరించుకొని సిపిఎం జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ భారత స్వాతంత్ర పోరాటానికి ముందు కార్మికులు పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేసిందని అదేవిధంగా భారత రాజ్యాంగం ద్వారా దేశంలోని ప్రజలకు అనేక హక్కులు అవకాశాలు ఉన్నాయని వాటిని తొలగించేందుకు భారత రాజ్యాంగాన్ని సమూలంగా మార్చాలని కుట్రలను చేస్తుందన్నారు. విపరీతంగా ధరలను పెంచుతూ కార్పొరేట్లకు లాభం వచ్చే విధంగా పేదలపై తీవ్రమైన బారాలు పడే విధంగా పరిపాలన కొనసాగిస్తుందన్నారు. మరోవైపు ప్రజల్లో కులమత వైశాల్యాలను సృష్టిస్తూ ప్రజలను విభజించే ప్రయత్నాలు చేస్తుందన్నారు. ప్రజలు ఐక్యంగా ఉండి బిజెపి అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై తిరగబడేందుకు పోరాటాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జండా ఆవిష్కరణ సిపిఎం సీనియర్ నాయకులు ఏనుగు సాయి రెడ్డి నిర్వహించగా సిపిఎం మండల కమిటీ సభ్యులు భీమనబోయిన జంగయ్య, నాయకులు గూడూరు బుచ్చిరెడ్డి, పన్నాల పాండు రెడ్డి, ఏనుగు ప్రభాకర్ రెడ్డి, చేగురి నరసింహ, కేసాని మల్లేశం, సిఐటియు నాయకులు ఎల్లంకి బాలయ్య, సింగిరెడ్డి బాల్ రెడ్డి, పొట్ట మల్లయ్య, సుర్కంటి యాదిరెడ్డి, కీసరి ప్రతాప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోటార్ సైకిళ్ల దొంగ అరెస్టు

**10 ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



**అశ్వారావుపేట, మే5(నిఘా న్యూస్):** అశ్వారావుపేట పోలీసులు వాహన తనికీలలో పట్టుబడిన అంతరాష్ట్ర మోటారు సైకిళ్ళ దొంగను అరెస్ట్ చేసి 10ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ అశ్వారావుపేట పోలీస్‌స్టేషన్ లో వివరాలు తెలిపారు. ఏలూరు జిల్లా, జంగారెడ్డి గూడెం మండలం, పుట్లగట్లగూడెం గ్రామానికి చెందిన ముత్యాల గణేష్ ఆటో డ్రైవర్ ( 33 ) చెడు వ్యాసనాలకు బానిసై మోటారు సైకిళ్ళ దొంగత నాలకు అలవాటుగా చేసుకొని బస్టాండ్, సంతలు, షాపుల వంటి రద్దీగా ఉండే జానా సంచారం గల ప్రదేశాలలో నిలిపి ఉన్న వాహనాలను నకిలీ తాలపు చెవులతో తరస్కరిం చడమే అతను టార్గెట్‌గా పెట్టుకొని, తెలంగాణలో దొంగిలించినవి ఆంధ్రా లో, ఆంధ్రాలో దొంగిలించినవి తెలంగాణాలో నంబరు ప్లేట్లు మార్చి అమ్మేందుకు ప్రయత్నం చేస్తూ ఉంటాడని తెలిపారు. ఆశ్వారావుపేట పోలీస్ స్టేషన్ పరిదిలో 3, దమ్మపేట పోలీస్ స్టేషన్ పరిదిలో 1, పక్క రాష్ట్రం అయిన ఆంధ్రాలోని తడికలపూడి పోలీస్ స్టేషన్ పరిదిలో ఆరు దొంగించినట్లు తెలిపారు. గణేష్ మద్యానికి, జల్సాలకు,వ్యసనాలకు అలవాటుపడి వచ్చే ఆదాయం అతని అలవాట్లకు, జల్సాలకు సరిపోక పోవడంతో సుమారు గత 6 నెలల నుండి మోటారు సైకిల్ లను దొంగతనాలు చేస్తునట్టు తెలిపారు. అట్టి మోటారు సైకిల్ లను పోలీసు వారు పంచుల సమక్షంలో స్వాదీన పరుచుకుని ముద్దాయిని రిమాండ్ కు తరలించారు. కేసును చేధించిన అశ్వారావుపేట సిఐ నాగరాజు,ఎస్ఐ లు యయాతిరాజు, అఖిల, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ నాగేందర్రావు, కానిస్టేబుల్ వేంకటేశ్వరరావులను డిఎస్పి అభినందించారు.

# ధర్మారంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన సీతక్క



**ధర్మపురి, మే 5(నిఘా న్యూస్):** సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారంధర్మపురి మండలం రాయపట్నం, ఎండపెల్లి మండలం రాజరంపల్లి వద్ద మంత్రికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ధర్మారం మండలంలో సిఆర్ఆర్ గ్రాంట్ కింద మంజూరు అయిన ధర్మారం మండలం తెనుగువాడ ధర్మారం నుంచి ఎండపల్లి క్రాస్ రొడ్డు వరకు మూడు కోట్ల 20 లక్షలతో నిర్మించే బీటీ రోడ్డు పనులు, పోచమ్మ ఓర్రె,ఖిలా వనపర్తి 1.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిడి వర్క్ నిర్మాణ పనులను పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్,జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష,పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు,రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ పంచాయతీరాజ్ శాఖ పరిధిలో నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేసేందుకు ధర్మారం రావడం సంతోషంగా ఉందన్నారు. పేద ప్రజల సంక్షేమం అభివృద్ధి రెండు కండ్లు లాగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పాలన కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రజల సంక్షేమం మరవడం లేదని, అదే సమయంలో అభివృద్ధి విస్మరించడం లేదని,ఇదే పంథా కొనసాగిస్తూ పాలన జరుగుతుందని తెలిపారు. వెనుకబడిన నియోజకవర్గాలకు అత్యధికంగా నిధులు ఇవ్వాలనే లక్ష్యంతో పంచాయతీరాజ్, మహిళా సంక్షేమ శాఖ నుంచి నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. దేశవ్యాప్తంగా కులగన చేపట్టాలని రాహుల్ గాంధీ ఆలోచన విధానాలను మొట్టమొదటిసారి అమలు చేసింది తెలంగాణ రాష్ట్రమని అన్నారు. మన రాష్ట్రంలో చేసిన కులగణను ఆదర్శంగా తీసుకుని కేంద్రం కుల గణన ప్రకటించడం సంతోషకరమన్నారు. రేవంతన్న అభిమాని ఓరెం చిరంజీవి మంత్రి సీతక్కకు తన చిత్రపటాన్ని బహుమతిగా అందించటంతో మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, తాసిల్దార్ ఎండి వకీల్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, మండలాధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాగిరెడ్డి తిరుపతిరెడ్డి,ఏఎంసి చైర్మన్ రూపుల నాయక్,ఏఎంసీ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మొవ్వలో పిడుగుపాటుకు మృతి చెందిన కోసూరు గ్రామా వెల్డింగ్ కార్మికుడు మాతంగి సుప్రదీప్ కుటుంబాన్ని ప్రభుత్వ అన్ని విధాల ఆదుకోవాలని, ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని సోమవారం మొవ్వ తాసిల్దార్ కి కుటుంబ సభ్యులు, సిపిఎం మండల నాయకులు అర్జీని సమర్పించారు. శీలం నారాయణ రావు, కొడాలి శ్రీనివాసరావు, కాకి రాజశేఖర్, లాజర్, కొడాలి కరుణాకర్ రావు, చిగురుపల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

- మొవ్వ, మే 5 (నిఘా న్యూస్):



వలిగొండ మండలం అరూరు గ్రామం లో శ్రీ చెన్నకేశవ స్వామి జాతరకు భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నీ,ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి, వేదాంతం రాజ సింహం చార్యులు జిల్లా కాంగ్రెస్ నాయకులు బండారు నరసింహారెడ్డి, వలిగొండ మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిలకమర్రి కనకాచారి, సింగిల్ విండో డైరెక్టర్ ఆవుల స్వామి, మచ్చగిరి గుట్ట డైరెక్టర్ బండి రవికుమార్, అరూరు గీత కార్మిక సంఘం అధ్యక్షులు కళ్లెం బాల శంకర్, మాజీ ఎంపిటిసి పోలేపాక చంద్రయ్య, మాజీ సర్పంచ్ పోలేపాక చెమ్మయ్య, మత్స్య కార్మిక సంఘం కార్యదర్శి పిట్టల సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

- వలిగొండ, మే 5(నిఘా న్యూస్):

# అట్టహాసంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి జన్మదిన వేడుకలు



**బాలాపూర్, మే5 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి జన్మదిన సందర్భంగా మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లెలగూడ బాలాజీ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, భారీ గజమాలతో సబితా ఇంద్రా రెడ్డినీ సత్కరించి భారీ ర్యాలీగా సామ యాది రెడ్డి గార్డెన్ కు తరలివెళ్లారు. వేలాదిగా తరలివచ్చిన బీఆర్ఎస్ కార్యకర్తలు, ఆమె అభిమానులు భారీ కేకులతో, శాలువాలతో సత్కరించి ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, సిద్దాల లావణ్య బీరప్ప, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ గౌడ్, అర్కల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అనిల్ యాదవ్, సునీత బాలరాజ్, విజయలక్ష్మి, లలితా జగన్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా బోర్ వేస్తే కఠిన చర్యలు

**రెండు బోర్ వెల్స్ సీజ్ : రూ.80 వేలు జరిమానా**

**ఉప్పల్ ఎమ్మార్వో టీ.వాణి రెడ్డి**



**ఉప్పల్, మే 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ మండల పరిధిలోని ఎమ్మార్వో అనుమతి లేకుండా బోర్ వెయ్యొద్దు, అనుమతి లేకుండా వేసిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉప్పల్ ఎమ్మార్వో టి, వాణిరెడ్డి మండల ప్రజలకు తెలిపారు. సోమవారం మేడ్చల్-మల్కాజిరి జిల్లా ఉప్పల్ మండల పరిధిలోని బీరప్ప గడ్డ, కొత్తపేటలోని న్యూ మారుతి నగర్ లోని అనుమతి లేకుండా బోరు వేస్తున్న 2 బోర్ వెల్స్ ను ఉప్పల్ ఎమ్మార్వో టి,వాణిరెడ్డి,డిప్యూటీ తాసిల్దార్ సునీల్ కుమార్ ఆదేశాల మేరకు ఉప్పల్ ఆర్, ఐలు ఎం,అశ్విని గౌడ్,పి, సామ్సన్ పాల్, జూనియర్ అసిస్టెంట్లు ఎం, అలివేలు, పి,వెంకన్న, లక్ష్మిలు సీజ్ చేశారు. అనంతరం రూ. 80 వేలు జరిమానా వేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అనుమతి తీసుకొని బోర్ వేసుకోవాలని వారు సూచించారు. అనుమతి లేకుండా బోర్ వేస్తే కఠిన చర్యలు తప్పవు అని వారు హెచ్చరించారు.



మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 14వ డివిజన్ వెంకటాపూర్ గ్రామంలో సబితా ఇంద్రారెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఇంచార్జ్ సిల్వేరి సాంబశివ ఆధ్వర్యంలో చిన్నారులచే కేక్ కట్ చేయించి పలకలు, పండ్లు పంపిణీ చేసి సబితమ్మకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జె శ్రీనివాస్ యాదవ్, కాల్వ గణేష్ ముదిరాజ్, రాళ్ల బండి కుమార్ గౌడ్ ఠాకూర్, సంజయ్ సింగ్, మహిపాల్ రెడ్డి, కోటేశ్వర్, భాస్కర్, సురేష్ యాదవ్, అంగన్వాడి చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

- బాలాపూర్, మే 5 (నిఘా న్యూస్):

# ఘనంగా ఎమ్మెల్యే సబితా రెడ్డి జన్మదిన వేడుకలు



**మహేశ్వరం, మే 5(నిఘా న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలోని జన్నాయిగూడలో ఉన్న ప్రసిద్ధ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ స్వామివారికి విశేష అభిషేకాలు, అర్చనలు నిర్వహించగా,పండితులు సబితమ్మకు ఆశీర్వచనాలు అందించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ఏర్పాటైన ఈ కార్యక్రమంలో, సబితమ్మకి అభిమానులు గజమాలతో ఘన సత్కారం చేశారు. భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ కార్యకర్తలు, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణంపై అధికారుల నిర్లక్ష్యం

**ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్**



**బాగ్‌లింగంపల్లి, మే 5(నిఘా న్యూస్):** హైదరాబాద్ నగరంలో వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేసే ఇంకుడుగుంటల నిర్మాణంపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ డెవలప్మెంట్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎస్పీ హెచ్ రంగయ్య ఆరోపించారు. వర్షాలు ముంచుకొస్తున్న తరుణంలో నగరంలో భూగర్భ జలాలను పెంచే ఈ గుంటలు ఎంతో ముఖ్యమైనా అధికారులు పట్టించుకోవడం లేదని అయన ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు ఇటీవల నిర్వహించిన సర్వేలో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెల్లడయ్యాయని తెలిపారు. 300 చదరపు మీటర్లకు పైగా విస్తీర్ణం కలిగిన 42 వేల భవనాలలో ఇంకా 17 వేల భవనాలలో ఇంకుడుగుంటలు నిర్మించలేదని తేలడం అత్యంత బాధాకరమన్నారు. ఇంకుడుగుంటలు నిర్మించని వారికి జనవరి 1, 2025 నుండి వాటర్ ట్యాంకర్ సేవలపై డబుల్ ఛార్జీలు విధిస్తామని అధికారులు హెచ్చరించినా, ఆచరణలో ఆ చర్యలు కనిపించడం లేదని రంగయ్య వాపోయారు. టౌన్ ప్లానింగ్ విభాగం ఏసీపీ దేవేందర్ కొత్త నిర్మాణదారులకు నోటీసులు జారీ చేస్తున్నామని చెబుతున్నారని, పాత భవనాల ఇంకుడు గుంతల విషయంలో తీసుకుంటున్న చర్యలు అంతంతమాత్రంగానే ఉన్నాయని రంగయ్య పేర్కొన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్ ఈ విషయంపై తక్షణమే దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు. వర్షపు నీటిని భూమిలోకి ఇంకేలా చేయడం వల్ల భూగర్భ జలాల స్థాయి గణనీయంగా పెరుగుతుందని, ఇది నగరానికి దీర్ఘకాలికంగా ఎంతో మేలు చేస్తుందని అభిప్రాయపడ్డారు. వర్షాకాలం సమీపిస్తున్నందున, హైదరాబాద్ నగరంలో నీటి కొరతను నివారించ డానికి ఈ ఇంకుడుగుంటల నిర్మాణం అత్యంత కీలకమైనదని పేర్కొన్నారు. అవసరం అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ విషయంపై అధికారులను ప్రత్యక్షంగా ఆదేశించాలని రంగయ్య కోరారు.

# ఎన్ఏడి జంక్షన్‌లో మున్సిపల్ కార్మికుల ర్యాలీ

**విశాఖపట్నం, మే 5 (నిఘా న్యూస్):** మే 20న సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో విశాఖలోని ఎన్ఏడి జంక్షన్ లో మున్సిపల్ కార్మికులు సోమవారం ర్యాలీ నిర్వహించారు. నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఎస్. శ్రావణ్ కుమార్ ఏ. అప్పలరాజు అప్పల సూరమ్మ, కనక వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.






అంబర్ పేట మండల కార్యాలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకటేష్ 42 మంది లబ్ధిదారులకు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ వీరాబాయి, కార్పొరేటర్లు విజయ కుమార్ గౌడ్, పద్మా వెంకట్ రెడ్డి, కార్పోరేటర్ అమృత తదితరులు పాల్గొన్నారు.

- అంబర్‌పేట, మే 5(నిఘా న్యూస్):



అంబర్ పేట ఫ్లై ఓవర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కలిసారు. ఈ సందర్భంగా ఫ్లై ఓవర్ కింది భాగంలో సర్వీస్ రోడ్ ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కేంద్రమంత్రికి వినతి పత్రాన్ని సమర్పించారు. దీనిపై సానుకూలంగా స్పందించి కేంద్రమంత్రి సంబంధిత అధికారులతోని మాట్లాడి సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

- అంబర్‌పేట, మే 5(నిఘా న్యూస్):



అంబర్ పేట పోలీస్ స్టేషన్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన టీ. కిరణ్ కుమార్ ను పలువురు నాయకులు సోమవారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబోలు నర్సింహారెడ్డి, నాయకులు గడ్డం రవి, వెంకట్ రెడ్డి, మమ్మద్ ముస్తాక్ తదితరులు ఇన్స్పెక్టర్ ను శాలువాతో సన్మానించారు.

- అంబర్‌పేట, మే 5(నిఘా న్యూస్):


## అర్హులైన వారికే ఇందిరమ్మ ఇండ్లు కేటాయించండి

### రాష్ట్ర హౌసింగ్ ఏం డి విపి గౌతమ్



**వరంగల్, మే 5 (నిఘా న్యూస్):** హైదరాబాద్ నుండి అదనపు కలెక్టర్‌లు మునిసిపల్ కమిషనర్‌లు హౌసింగ్ పిడిలతో వీడియో కాన్ఫరెన్స్, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని రాష్ట్ర హౌసింగ్ ఏం డి విపి గౌతమ్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అదనపు కలెక్టర్లు మున్సిపల్ కమిషనర్ లు హౌసింగ్ పిడి లతో హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమర్థవంతంగా నిర్వహించడానికి తగు సూచనలు చేశారు. నగరం నుండి కమిషనర్ డా. అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎండి మాట్లాడుతూ నగరంలో జనాభా ప్రాతిపదికన ఇప్పటివరకు ఎంతమంది ఇందిరమ్మ ఇళ్లకు అర్హులను గుర్తించారని క్షేత్ర స్థాయిలో వెరిఫికేషన్ అధికారులు ఇప్పటివరకు ఎన్ని గుర్తించారని గుర్తించిన వారి జాబితాను కలెక్టర్ లాగిన్ లోకి పంపించాలని సమీక్షించి ఈ నెల 8 లోగా పూర్తి చేసి 10 వ తేదీ లోగా ప్రొసీడింగ్స్ అందించేలా చూడాలని నమోదు క్రమంలో పోర్టల్ లో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ఏం డి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ ఆలి వేలు డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి రాజేశ్వర్ ఐ టి మేనేజర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్‌లో పోలీసుల ఫ్లాగ్ మార్చ్



**తూప్రాన్, మే 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలో తూప్రాన్ పోలీస్ స్టేషన్ నుండి ఆర్ ఎ ఎఫ్. ఫోర్స్ తో కలిసి ఫ్లాగ్ మార్చ్ ను తూప్రాన్ ఎస్ఐ శివానందం, ఎస్సై టు యాదగిరి, మనోహరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ షీటీం సిబ్బంది ఆధ్వర్యంలో పోలీసుల పద్ధతిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినారు.

# ఘనంగా ఏజిటియుపిఎస్ఎస్ వార్షికోత్సవం



- గాండ్ల కులస్తులను ప్రభుత్వం ఆదుకోవాలి
- ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు
- తిరుపతిలో గాండ్ల భవనం ఏర్పాటు చేయాలి : మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్

**తిరుపతి, మే 5(నిఘా న్యూస్):** అత్యంత ఘనంగా ఏజిటియుపిఎస్ఎస్ ప్రథమ వార్షికోత్సవమును అధ్యక్షులు వాకాటి హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయుల పెన్షనర్స్ ల సంక్షేమ సంఘం ప్రథమ వార్షికోత్సవ కార్యక్రమానికి అతిథులుగా చిత్తూరు జిల్లా కుప్పం తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు, అలాగే పుంగనూరు మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్, కడప మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,తిరుపతి బీసీ నాయకులు యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్స్, చిత్రాడ అప్పారావు, ఆ సంఘంగా రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు రెడ్డి రమేష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జామి పద్మావతి, రాష్ట్ర కోశాధికారి హేమాద్రి తిరుపతి జిల్లా అధ్యక్షుడు కందాటి రామ్ శెట్టి సంఘం నాయకులు కుల బాంధవులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ గౌను వారి శ్రీనివాసులు మాట్లాడుతూ గాండ్ల కులస్తు లందరూ అన్ని విధాల అభివృద్ధి చెందాలంటే విద్య వ్యాపారాలలో ముందుకు రావాలని అలాగే రాజకీయాలలో తమకంటూ గుర్తింపు తెచ్చుకోవాలని అప్పుడే కులము ప్రజలు అన్ని విధాల అభివృద్ధి చెందుతారని అందుకు ఈ సంఘం పూర్తి సహాయ సహకారాలు అందిస్తూ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళుతున్నారనీ ఆ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు వాకాటి హరికృష్ణను కొనియాడారు,మాజీ ఎమ్మెల్యే బగ్గిడి గోపాల్ మాట్లాడుతూ తిరుపతి పుణ్యక్షేత్రంలో గాండ్ల కులస్తుల కంటూ ఒక భవనాన్ని ఏర్పాటు చేసుకుంటే బాగుంటుందని అందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రీతి పాత్రుడు కుప్పం నియోజకవర్గం నుంచి విచ్చేసిన మాజీ ఎమ్మెల్సీ గౌని వారి శ్రీనివాసులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తే తప్పకుండా పని అవుతుందని గాండ్ల కుల అభివృద్ధికి అందరి సహాయ సహకారాలు అవసరమని అన్నారు. ఆ సంఘం అధ్యక్షులు వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి పట్టణాలు పెద్ద పెద్ద నగరాలలో ఉన్నటువంటి తమ కులస్తులందరినీ ఏకతాటిపై తీసుకురావాలన్న తపనతో తాము శ్రమిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ, జిల్లా అధ్యక్షులు రావిచెట్టి,ఆ సంఘం ట్రెజరర్ డాక్టర్ భాస్కర్, జిల్లా నాయకులు బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి చెరుకుల ఈశ్వరయ్య,జిల్లా అధ్యక్షులు ఏఆర్ కుమార్,మోహన్ శెట్టి,అనంతపురం జిల్లా అధ్యక్షులు నరసింహుడు రమేష్ బాబు కలకట విజయభాస్కర్ యాదాటి శివప్రసాద్ గోపికృష్ణ రాము పైడ్రాజు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం,జిల్లా అధికార ప్రతినిధి రామారావు పాల్గొన్నారు.

# ఉత్తమ ఫలితాలు సాధించిన బాలికలకు సన్మానం



**అశ్వారావుపేట, మే 5(నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలం, మామిళ్ళవారిగూడెం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో చదివి పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన తిరుమలకుంట గ్రామానికి చెందిన 500/600 మార్కులు దాటినా విద్యార్థినిలు కారం సుస్మిత(541), సోడెం వెంకటరమణ(525), తలగాని నాగ వేంకట భావన(517), మార్గణి వైష్ణవి(517 ), నారం అక్షయ(510), వీరంకి సాయి హర్షిత(507), విద్యార్థినిలను గ్రామస్థులు సన్మానం చేసి అభినందించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ..భవిష్యత్తులో ఇదే విధంగా ఉత్తమ ప్రతిభకనబరిచి అనుకున్న లక్ష్యాన్ని చేరుకోని సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు పిల్లల నుండి ఆశించేది డబ్బో ఇంకా వెరెనో కాదని అందరిలో మంచి పేరు తెచ్చుకొని వారికి మంచి పేరు తేవాలని, మంచి ప్రయోజకులు ఐతే ఆ తల్లిదండ్రులు పడే సంతోషం మాటల్లో చెప్పలేనిది అని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జుజ్జూరి దుర్గారావు, ఉమ్మల లచ్చిరెడ్డి, టెలికామ్ అడ్వైజరీ కమిటీ సభ్యుడు పల్లెల రామలక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గడ్డం ఏసు, గ్రామ ఉపాధ్యక్షుడు మోడియం శ్రీనివాసరావు, మాడి గంగరాజు, బొర్రా వెంకటేశ్వరావు ,మొద్దు మరియమ్మ, పరికల రాంబాబు, కోర్స రాజేష్, మోడియం వీరేశ్వరరావు, తలగాని చిట్టిబాబు, మడకం అంజిబాబు, కొత్తపల్లి సీతారామయ్య వీరంకి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# రైల్వేల ఆధునీకరణతో ఉపాధి కోల్పోతున్నాం

### రైల్వే కూలీల వినతిపై కేంద్రానికి లేఖ రాసిన ఎంపీ గురుమూర్తి



**తిరుపతి, మే 5(నిఘా న్యూస్):** తిరుపతి రైల్వే స్టేషన్‌లో పని చేస్తున్న లైసెన్స్‌డ్ కూలీలు తాము ఎదుర్కొంటున్న సమస్యలపై సోమవారం తిరుపతి ఎంపీ డా,మద్దిల గురుమూర్తిని కలిసి వినతి పత్రం సమర్పించారు. తిరుపతి రైల్వే స్టేషన్ ఆధునీకరణ కారణంగా తాము ఉపాధిని కోల్పోతున్నామన్న విషయాన్ని ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యలపై స్పందించిన ఎంపీ గురుమూర్తి రైల్వే శాఖా మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ రాశారు. ఈ లేఖలో, తిరుపతి రైల్వే స్టేషన్‌లో గత 15 నుండి 30 సంవత్సరాలుగా సేవలందిస్తున్న లైసెన్స్‌డ్ పోర్టర్లు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. స్టేషన్‌లో ఇటీవల ఏర్పాటు చేసిన ఎస్కలేటర్లు, బ్యాటరీ వాహనాలు, లగేజ్ ట్రాలీలు వలన కూలీల అవసరం తగ్గడంతో వీరి ఆదాయం తీవ్రంగా పడిపోయిందని వివరించారు. చాలామంది పోర్టర్లు నిరక్షరాస్యులు కావడంతో ఇప్పుడు విస్తృతంగా వినియోగంలో ఉన్న ఆన్‌లైన్ పోర్టర్ బుకింగ్ సదుపాయాలు వీరికి అందుబాటులో లేవని కూడా ఈ లేఖలో పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగ ప్రయాణికులకు వీరు అందించే సహాయ సేవలు ఇప్పటికీ అత్యవసరంగా ఉన్నాయని పేర్కొన్నారు. వీరి జీవనోపాధి పరిరక్షణ కోసం స్టేషన్ ఆధారిత ఉద్యోగాల్లో వారికి ప్రాధాన్యత ఇవ్వడం, లైసెన్స్‌డ్ పోర్టర్ సేవలను కొనసాగించడం, ఆఫ్‌లైన్ బుకింగ్ సదుపాయాలను అందుబాటులో ఉంచడం, సంక్షేమ పథకాలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని విన్నవించారు. అలాగే వీరి సుదీర్ఘ సేవలను పరిగణలోకి తీసుకుని జీవనోపాధి కల్పించే విదంగా న్యాయం చేయాలని ఎంపీ డా. గురుమూర్తి రైల్వే మంత్రిని కోరారు.

## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు భరోసా



సిద్దిపేట, మే 5 (నిఘా న్యూస్): సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలంలో కురిసిన అకాల వర్షానికి పలు గ్రామాల రైతుల వరి పంటలకు తీవ్రంగా నష్టం వాటిల్లడంతో సోమవారం సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు కొమ్ము విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఐ ఎన్ టి యూసి అధ్యక్షులు వడ్లకొండ రవీందర్ గౌడ్ లు మండల వ్యవసాయం అధికారులతో కలిసి నష్టపోయిన ఆయా గ్రామాల రైతులను పరామర్శించి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతును తప్పకుండ ఆదుకుంటుందని భరోసా కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కురిసిన అకాల వర్షం రైతులను కుదిపేసేలా చేయడం చాలా బాధాకరం అన్నారు. వాస్తవ పరిస్థితులను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ శివరామ కృష్ణ, ఏఈఓ మౌనిక, కాంగ్రెస్ పార్టీ కొండపాక మండల ఆత్మ కమిటీ సభ్యులు ఆకారం సరోజ శ్రీనివాస్, కిషన్, పార్టీ సీనియర్ నాయకులు బ్రహ్మం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సామ్రాజ్య లక్ష్మీ అలంకరణలో భద్రకాళి అమ్మవారు



**వరంగల్, మే 5 (నిఘా న్యూస్):** కాకతీయుల రాజధాని ఏకశిలా నగరంగా చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళీ భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు ఏడవ రోజుకు చేరుకున్నాయి. నిత్యాహ్నికం నిర్వహించిన తదుపరి చతు స్థానార్చన జరిపిన తర్వాత అమ్మవారికి గంధోత్సవం, సాయంకాలం సాలభంజిక వాహనం పై అమ్మవారిని సామ్రాజ్యలక్ష్మిగా అలంకరించి ఊరేగింపు జరిపారు. అమ్మవారికి చందనోత్సవం జరుపడం వల్ల భక్తులకు శ్వాసకోశ సంబంధమైన చర్మ సంబంధమైన ఏలాంటి రుగ్మతలు ఉండవు. సాలభంజిక వాహనం మీద 32 మంది దేవకన్యలు వేసే ప్రశ్నల వర్షానికి ప్రత్యుత్తరమిస్తూ ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ తన సర్వజ్ఞత్వాన్ని తెలుపుతుంది. సాలభంజిక వాహనం మీద సేవింపబడుతున్న అమ్మవారిని దర్శిస్తే సకల శక్తులు సమకూరుతాయి. విద్యా, ఐశ్వర్యం, పరాక్రమం సమకూరుతాయని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు ఉచిత ప్రసాద వితరణ, చల్లని త్రాగునీరు, అమ్మవారి దర్శనం తదితర ఏర్పాట్లను ఆలయ ఈఓ శేషు భారతి పర్యవేక్షించారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు లయన్ డాక్టర్ ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులలో నగర మేయర్ గుండు సుధారిణి, పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గుండు ప్రభాకర్, కో ఆర్డినేటర్ వడ్నాల నరేందర్, గౌరవ అధ్యక్షులు కుసుమ సతీషం, కార్యదర్శి గోరంటల రాజు, బేతి అశోక్, చిప్ప వెంకటేశ్వర్లు, డి.ఎన్. మూర్తి, జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షులు సాంబారి సమ్మారావు, గడ్డం భాస్కర్, దుష్ట జనార్ధన్, బైరి శ్యాంసుందర్, అక్కినేని వెంకటేశ్వర్లు, బైరి మురళీకృష్ణ, గుండేటి నరేంద్ర, వేముల నాగరాజు, వేముల సదానందం, వంగరి సూర్యనారాయణ, నల్ల సత్యం, వేణు డివిజన్ ప్రెసిడెంట్లు, కార్యవర్గ సభ్యులు, చేనేత కార్మికులు సంఘాల ప్రతినిధులు, సొసైటీ సభ్యులు, కుల బాంధవులు తదితరులు అమ్మవారికి పట్టువస్త్రాలు, పూలు, పండ్లు, పసుపు, కుంకుమలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించి అభిషేకములు నిర్వహింపజేశారు. పూజానంతరం మహాన్నదానం నిర్వహించారు.

## ఎమ్మెల్యే రామచంద్రు నాయక్ జన్మదిన పెళ్లిరోజు వేడుకలు

### పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుమేర్చంద్ జైన్



**డోర్నకల్, మే 5(నిఘా న్యూస్):** ప్రజాసేవే సంకల్పం నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా నిత్యం ప్రజల మధ్య ఉంటూ సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా సేవలు అందిస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్ పెళ్లిరోజు పుట్టినరోజు వేడుకలను పట్టణ కాంగ్రెస్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ పట్టణ అధ్యక్షుడు కాల సుమేచంద్ జైన్ ఘనంగా నిర్వహించారు. సోమవారం మున్సిపల్ కేంద్రంలోని గాంధీ సెంటర్ లో కేక్ కట్ చేసి స్వీట్స్ పంచారు. ఈ వేడుకలలో మాదా శ్రీనివాస్ శ్రీలం శ్రీనివాస్ ఎల్లావుల హరికృష్ణ మల్లం అనిల్ బిక్కసాని రామకృష్ణ రెడ్డబోయిన శంకర్ ఖాదర్ బాబా, ఫరీద్, భాస్కర్ బద్రు నాయక్ తారాచంద్ హనుమ నాయకులు కార్యకర్తలు అభిమానులు వ్యాపారవేత్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కామ్రేడ్ లక్ష్మణ్ నాలుగవ వర్ధంతి




**మద్దూర్, మే 5 (నిఘా న్యూస్):** కరోనా కాలంలో అమరుడైన లక్ష్మణ్ బడుగు బలహీన వర్గాలు కార్మిక కర్షక లోకం కోసం ఎనలేని పోరాటం చేసిన ఎర్రజెండ ముద్దుబిడ్డ ఎక్కడ సమస్య ఉంటే అక్కడ నేనున్నానంటూ గొంతెత్తిన నాయకుడు అని నేటికీ నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో సిపిఎం పార్టీ, సిఐటియు ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా మద్దూరు మండల కేంద్రంలో ఆయన వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయన చేసిన కృషిని పోరాటాలను గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశల కోసం,కోరుకున్న సమసమాజ నిర్మాణం కోసం పోరాడుతామని నినాదాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ నాయకులు మహమ్మద్ అలీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు హనుమంతు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సంతోష్ వివిధ ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కూచిపుడి నృత్యంలో రాణిస్తున్న శ్యాన్విక



**మేడిపల్లి, మే 5(నిఘా న్యూస్):** కూచిపుడి నృత్యంలో అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన కుమారి శ్యాన్విక అందరి దృష్టిని ఆకర్షించి అభినందనలు అందుకుంది. పీర్జాదిగూడ కార్పోరేషన్ మేడిపల్లికి చెందిన కుమారి శ్యాన్విక యాదాద్రి జిల్లా భువనగిరి లోని స్వర్ణగిరి ఆలయం ఆవరణలో నిర్వహించిన కూచిపుడి నృత్యంలో పాల్గొని అత్యంత ప్రతిభాపాటవాలు ప్రదర్శించింది చిన్న వయసులోనే అద్భుతంగా నృత్యం చేసి అందరి దృష్టి ఆకర్షించింది. తక్కువ సమయంలో కూచిపుడి నృత్యంపై పట్టు సాధించటం గర్వించదగిన విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు, భక్తులు పాల్గొన్నారు.

## మూట కొండూరులో పెట్రోల్ బంకు ప్రారంభం



**మూటకొండూరు, మే 5 (నిఘా న్యూస్):** మూటకొండూరు మండలం మండల కేంద్రంలోని మోటకొండూరు వంగపల్లిమెయిన్ రోడ్ లో గల దత్త సాయి కే ఎస్ కే ఐఓసీ ఇండియన్ ఆయిల్ పంపును సోమవారం ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ యజమాని, పిసరి, విట్టల్ రెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి కొబ్బరికాయలు కొట్టి బంకును ప్రారంభించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంకు వినియోగదారులు మండల కేంద్రంలోని వాహనాదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని బంకును వ్యాపార రంగంలో అభివృద్ధి చేసి ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. కార్యక్రమంలో రాజు యాదవ్, వివిధ పార్టీల నాయకులు వినియోగదారులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## తూప్రాన్ తహసిల్దార్‌గా శ్రీనివాస్



**తూప్రాన్, మే 5 (నిఘా న్యూస్):** తూప్రాన్ మండల తహసిల్దార్ గా టి. శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు చేపట్టినారు. ఇక్కడ పని చేసిన తహసిల్దార్ విజయలక్ష్మి నర్సాపూర్ డి.ఏ.ఓ గా బదిలీపై వెళ్లారు. ఇందుకుగాను పలువురు ప్రజా ప్రతినిధులు నూతనంగా బాధ్యతలను చేపట్టిన ఎమ్మార్వో శ్రీనివాస్‌ను అభినందించారు.

# అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లు సీజ్



**తూప్రాన్, మే 5 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని గుండ్రెడ్డిపల్లి వాగులో గత కొంతకాలంగా అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న ఇసుక మాఫియా, నమ్మదగిన సమాచారం మేరకు తూప్రాన్ ఎస్ఐ శివానందం, కానిస్టేబుల్ రాజు తో కలిసి వాగు సమీపంలోకి వెళ్ళగా నింపి ఉన్న ట్రాక్టర్ లు రెండు టీఎస్. 35 టి. 1866, టీఎస్ 35 టి. 1867 గల వాటిని పరిశీలించి అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఇరు ట్రాక్టర్ ల యజమానులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ శివానందం తెలిపారు.

# గన్నేరువరం ఎమ్మార్వోను కలిసిన కాంగ్రెస్ నేతలు



**గన్నేరువరం, మే 5 (నిఘా న్యూస్):** గన్నేరువరం మండల కేంద్రం లో నూతనంగా వచ్చిన గన్నేరువరం మండల తహసిల్దార్ జక్కిడి నరేందర్ ని మాజీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్, కరీంనగర్ జిల్లా కోపరేట్ బ్యాంక్ డైరెక్టర్ అల్వాల కోటి,మాజీ సర్పంచులు చింతల పల్లి నరసింహారెడ్డి, ముసుకు కరుణాకర్ రెడ్డి,దుడ్డు మల్లేశం,బద్దం సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వోడ్నాల నర్సయ్య,మాజీ ఉప సర్పంచులు బూర వెంకటేశ్వర్, సముద్రాల కరిష్మా జానీ,మైసంపల్లి తిరుపతి,రామంచ స్వామి, దొగ్గల ప్రదీప్,లింగంపల్లి హరీష్, కయ్యం సంపత్, కర్ణాకర్ రెడ్డి, సందనవేని ఆయిలయ్య, రంగనవేణి వీరయ్య,నక్క తిరుపతి, రేపాక బాబు,భూమాడి కిరణ్ రెడ్డి, ముత్యాల మోహన్ రెడ్డి, గడ్డం రాజిరెడ్డి, కవ్వంపల్లి రవి, గడ్డం రాజశేఖర్ రెడ్డి, కూన శ్రీధర్, కవ్వంపల్లి రవి,బామండ్ల రాజు లు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి సాయం

### రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్



**డోర్నకల్, మే 5 (నిఘా న్యూస్):** గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ పది రోజుల క్రితం మృతి చెందిన మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత సోమవారం దశదిన కర్మ సందర్భంగా తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ మాలోత్ నెహ్రూ నాయక్. ఈ సందర్భంగా మంద పద్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించిన రాష్ట్ర ఫైనాన్షియల్ డైరెక్టర్ మాలోత్ నెహ్రూ నాయక్. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందజేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అనంతుల ఉపేందర్ గౌడ్, పందిరి ఉపేందర్ గౌడ్, గంధసిరి శ్రీకాంత్, కాడెం రాఘవులు కాడెం హుస్సేన్ రామస్వామి, మంద గోపయ్య, మంద వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సాకి చెరువు పనులను పరిశీలించిన జిఎంఆర్



**పటాన్‌చెరు, మే 5 (నిఘా న్యూస్):** పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువులో 60 లక్షల రూపాయల వ్యయంతో చేపడుతున్న చెట్ల పొదల తొలగింపు పనులను సోమవారం ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడు కోట్ల రూపాయలతో చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్నామని తెలిపారు. పటాన్చెరు పట్టణ ప్రజల కోసం చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చి దిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎండిఏ అర్బన్ ఫారెస్ట్ ఎఫ్ ఆర్ ఓ ప్రణీత్ కౌర్, డిఆర్ఓ రవి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# అన్న ఆస్తిని కాజేద్దామని తమ్ముళ్ల ప్రయత్నం

- కంటతడి పెట్టిన వదిన
- పట్టించుకోని అధికారులు
- సంవత్సరాలు గడుస్తున్నా న్యాయం జరగలేదు
- బాధితురాలు కొండపల్లి రమాదేవి ఆవేదన



**డోర్నకల్, మే 5 (నిఘా న్యూస్):** ప్రజాసేవే సంకల్పంతో 1983 సంవత్సరంలో తెలుగుదేశం పార్టీ లో క్రియాశీల నాయకుడిగా ప్రజాప్రతినిధిగా సీరోల్ మండలం మన్నెగూడెం రెవిన్యూ సొసైటీ పరిధిలో మంచి పేరున్న కొండపల్లి గోపాల్ రెడ్డి,2002, సంవత్సరంలో అనారోగ్యంతో మృతి చెందడంతో తమ్ముళ్లు ఆస్తి ఇవ్వకుండా వదినను ఇబ్బంది పెడుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, సోమవారం సిరోల్ మండలం మన్నెగూడెం గ్రామంలో విలేకరుల సమావేశంలో కంటతడి పెట్టిన ప్రజా నాయకుడు కొండపల్లి గోపాల్ రెడ్డి సతీమణి రమాదేవి. ఈ సందర్భంగా మీడియా సమావేశంలో రమాదేవి మాట్లాడుతూ సీరోల్ మండలం మన్నెగూడ సొసైటీ చైర్మన్ కొండపల్లి సీతారామరెడ్డి. ఉమ్మడి ఆస్తిని రాజకీయ బలంతో వదినకు ఇవ్వకుండా బెదిరింపులకు పాల్పడుతున్న మన్నేగూడెం సొసైటీ చైర్మన్ సీతారామరెడ్డి. కొండపల్లి గోపాల్ రెడ్డి రమాదేవి కు సంబంధించిన భూమిలో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి వివిధ బ్యాంకుల్లో లక్షల్లో లోన్ తీసుకున్న సీతారామరెడ్డి. ఇదే విషయాన్ని రమాదేవి గట్టిగా నిలదీస్తే నీకు దిక్కున్న చోట చెప్పుకో అంటూ బెదిరింపులకు పాల్పడుతున్న సీతారామరెడ్డి. తన భూమి తనకు రావాల్సిన వాటా ఇవ్వాలంటూ రమాదేవి ఆధారాలతో వెల్లడించారు. మన్నెగూడెం గ్రామానికి చెందిన కొండపల్లి నరసింహారెడ్డికి ముగ్గురు కుమారులు 100 ఎకరాల భూమి ఉండగా 2002లో అనారోగ్యంతో పెద్ద కొడుకు కొండపల్లి గోపాల్ రెడ్డి మృతిచెందగా వారి ఆస్తి పంపకాలలో గోపాలరెడ్డి సతీమణి రమాదేవి భూమి పంచమని అడగగా పలుసార్లు పెద్దమనుషులు చెప్పినా వినకుండా భూమి మొత్తం కౌలుకు ఇస్తూ కౌలు ఇవ్వకుండా కొంత అమ్ముకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. నాకు ఒక కూతురు కొడుకు ఉన్నరు. నాకు రావాల్సిన వాటా ఇవ్వమని ఎన్నిసార్లు అడిగినా ఇవ్వకుండా ఇబ్బంది పెడుతూ భయాందోళనకు గురి చేస్తున్నాడు .ఈ భూమిని ఎవరు కొనకూడదు కౌలుకు తీసుకోకూడదని వేడుకుంటూ గ్రామ ప్రజలను మండల నాయకులు అధికారులు స్పందించి న్యాయం చేయాలని కొండపల్లి రమాదేవి తెలిపారు,మా కుటుంబానికి ఏమైనా ప్రాణహాని జరుగుతే కొండపల్లి సీతారామరెడ్డి కారణమని రమాదేవి ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజావాణి ఫిర్యాదుల సత్వర పరిష్కారం

### అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం, మే 5 (నిఘా న్యూస్):** ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రజల అర్జీలను స్వీకరించారు. రఘునాథపాలెం మండలానికి చెందిన సిహెచ్. కార్తిక్ శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కాలేజ్, పాన్వేకల్ లో 2023-24 విద్యా సంవత్సరంలో సి.ఎస్.ఈ. బ్రాంచ్ నందు చేరానని, అనివార్య కారణాలవల్ల చదువు ఆపివేసినప్పటికీ నా సర్టిఫికెట్స్ ను ఇవ్వకుండా నాలుగు సంవత్సరాల ఫీజు తీసుకురమ్మంటున్నారని, తన విద్యా సర్టిఫికెట్స్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గుదిమళ్ళ గ్రామానికి చెందిన కే. శైలజ తనకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం రూరల్ మండలం ఎంపిడీవోకు రాస్తూ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం అర్బన్ రామన్నపేటకు చెందిన ఎస్.కే. నాగుల్ మీరా తనకు బ్యాడ్జి లైసెన్స్ హెవీ లైసెన్స్ ఉన్నాయని, ఏదైనా ప్రభుత్వ కార్యాలయంలో డ్రైవర్ ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.వెలుగుమట్ల రెవెన్యూ గొల్లగూడెం గ్రామస్థులు తమ గ్రామంలో హిందూ స్మశాన వాటిక ఏర్పాటు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగానికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు.ప్రజావాణిలో జిల్లా రెవెన్యూ అధికారిణి పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ.అరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 8న జాబ్ మేళా వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**తిరుపతి, మే 5(నిఘా న్యూస్):** తిరుపతిలో ఈ నెల 8వ తేదీ జరగనున్న మెగా జాబ్ మేళా పోస్టర్‌ను సోమవారం ఉదయం తన కార్యాలయంలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆవిష్కరించారు. నగరంలోని భవాని నగర్ సర్కిల్‌లో ఉన్న గీతం స్కూల్‌లో 8వ తేది ఉదయం 8 గంటలకు జాబ్ మేళా ప్రారంభ మౌతుందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పారు. చదువుకుని ఖాళీగా ఉన్నటువంటి నిరుద్యోగ యువత కోసం శ్రీసిటీ, మేనకూరు సెజ్, ఈఎంసి క్లస్టర్,తిరుపతి, బెంగళూరు, హైదరాబాద్, చెన్నైలోని 16, బహుళ జాతీయ కంపెనీలలో 700, పైగా ఉద్యోగాల కొరకు మేళాలో ఇంటర్వ్యూలు జరుగుతాయని ఆయన తెలిపారు. జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ,డిప్లమా లేక ఏదైనా డిగ్రీ, పీజీలో పాస్ అయిన యువతి, యువకులు ఈ మెగాజాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే యువతీ యువకులు https://naipunyam.ap.gov.in/user-registration లింక్‌లో తప్పనిసరిగా రిజిస్టర్ చేసుకోవాలని ఆయన కోరారు. ఆన్ లైన్‌లో రిజిస్టర్ చేసుకోలేని వాళ్ళు ఆఫ్ లైన్ లోనూ రిజిస్టర్ చేసుకోవచ్చని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి లోకనాథం, టిడిపి నాయకులు మహేష్ యాదవ్, ఎస్వీ యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ రమణ, సురేష్, శ్రీగణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మే 20న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



### వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి స్వామి

**వలిగొండ, మే 5(నిఘా న్యూస్):** మే 20న కార్మిక చట్టాల రక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి కార్మికులకు పిలుపు నిచ్చారు. సోమవారం మండలం పరిధిలోని వర్కట్ పల్లి గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న వ్యవసాయ కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర అధికార బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేస్తూ నాలుగు లేబర్ కోడ్లను ఏర్పాటు చేసిందని దీని ద్వారా కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులు పోయాయని దీనికి వ్యతిరేకంగా వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ ట్రేడ్ యూనియన్లు, వ్యవసాయ కార్మిక సంఘాలు రైతు సంఘాలు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. దేశంలో 2004 ముందులో కరువు ఎదురైనప్పుడు కరువును నివారించేందుకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పోరాడిన ఫలితంగా యూపీఏ-1 కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రభుత్వ ఏర్పాటుకు బహిరంగ మద్దతునిచ్చిన వామపక్షాలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని సాధించి పెడితే నేడు మోడీ ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేదలకు పనిని దూరం చేసే కుట్రలు చేస్తుందని నిధుల కేటాయింపు చట్ట రక్షణ కూలీల సమస్యల సాధనకై జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో వ్యవసాయ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మీసాల పోశయ్య, బంగారి బిక్షపతి, ఐతరాజు నరసింహ, మీసాల ఇస్తారు, సిర్పంగి సత్తమ్మ, కూలీలు లోతుమల్ల వనజ, పోతరాజు భ్రమరాంబ, గుండు లావణ్య, బంగారి యాదమ్మ, మీసాల అండాలు, హంసమ్మ, మారమ్మ, షేక్ కరీం, మీసాల నరసింహ, మాడుగుల భారతమ్మ, కందుకూరి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శెట్టిగుంట గంగమ్మ తల్లి జాతర



**రైల్వే కోడూరు, మే 5(నిఘా న్యూస్):** రైల్వే కోడూరు మండలం శెట్టిగుంట గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా రైల్వే కోడూరు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇంచార్జ్, కూడ చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి, సతీమణి ముక్కా వరలక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా గంగమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులతో భక్తులతో కలిసి జాతర వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కుటమి నాయుకులు పాల్కొన్నారు.

# ఉచిత విద్య ప్రవేశాలకు మే 15 చివరి తేదీ




**చిట్వేలి, మే 5 (నిఘా న్యూస్):** విద్యా హక్కు చట్టం మేరకు 2025 - 26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు పాఠశాలల్లో ఒకటవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సోమవారం చిట్వేలు మండల విద్యాశాఖ అధికారి కోదండ నాయుడు తెలిపారు. ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను పేద విద్యార్థులకు కేటాయించారని తెలిపారు. మే 15 చివరి తేదీ అని, ఆసక్తి గలవారు తమ పరిధిలోని సచివాలయాలకు వెళ్లి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

# ముక్కావారి పల్లిలో 30 తులాల బంగారం చోరీ



**ఓబులవారిపల్లె, మే 5(నిఘా న్యూస్):** ఓబులవారిపల్లె మండలం ముక్కావారి పల్లెలో సోమవారం చోరీ జరిగింది. చెంగల రెడ్డి ఇంట్లో సుమారు 30 తులాల బంగారం దొంగలు దోచుకుని వెళ్లారు. బాధితుడు ఫిర్యాదు మేరకు ఓబులవారిపల్లి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ నాయుడు క్లూస్ టీమ్ తో చోరీ జరిగిన ప్రదేశానికి చేరుకుని పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ



**తిరుమల, మే 5 (నిఘా న్యూస్):** నారాయణవనం శ్రీ పద్మావతి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు, కరపత్రాలను టీటీడీ జెఈవో వి.వీరబ్రహ్మం ఆవిష్కరించారు. టీటీడీ పరిపాలనా భవనంలో గల జేఈవో కార్యాలయంలో సోమవారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జేఈవో మాట్లాడుతూ మే 11 నుండి 19వ తేదీ వరకు శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరగనున్నాయని తెలిపారు. మే 6న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం, మే 10న బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ నిర్వహిస్తారని చెప్పారు. ఈ సందర్భంగా టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టు, దాససాహిత్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక, భక్తి సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయాల డిప్యూటీ ఈవో నాగరత్న, ఏఈవో రవి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# నేడు ముషీరాబాద్ కేర్‌లో ఉచిత ఆస్థమా పరీక్షలు



**హైదరాబాద్, మే 5 (నిఘా న్యూస్):** ప్రపంచ ఆస్థమా దినోత్సవాన్ని పురస్కరించుకుని మే 6న ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్ లో 'ప్రతి క్షణం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకోండి' పేరుతో ఉచిత ఆస్థమా అవగాహన, స్క్రీనింగ్ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ముషీరాబాద్ లోని కేర్ హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.భారతి తెలిపారు. సీనియర్ శ్వాసకోశ నిపుణుడు డా.సయ్యద్ అబ్దుల్ అలీంతో కలసి ఆమె మాట్లాడుతూ ఆస్థమా కారణాలు, గుర్తింపు, చికిత్సపై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## బడి సంచి బరువును తగ్గించనున్న ప్రభుత్వం

**తిరుపతి, మే 5 (నిఘా న్యూస్):** రానున్న విద్యా సంవత్సరానికి సంబంధించి రూపు మారిన కొత్త పాఠ్యపుస్తకాలు మండల విద్యా వనరుల కేంద్రాలకు చేరాయి. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత చిన్నారుల పుస్తకాల సంచి (బ్యాగ్) బరువును తగ్గిస్తామని యువగళం పాదయాత్ర సందర్భంగా విద్యాశాఖ మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. అందుకు అనుగుణంగా 1, 2 వ తరగతులకు సంబంధించి తెలుగు, ఆంగ్లం, గణితం సబ్జెక్టులను కలిపి ఒకే పాఠ్య పుస్తకంలో, అదే విధంగా దానికి సంబంధించిన వర్క్ బుక్‌లను కలిపి మరొక దానిలో నూతనంగా ముద్రించారు. అంటే ఇక మీదట విద్యార్థులకు రెండు పుస్తకాలు మాత్రమే తమ సంచిలో తీసుకెళ్లాల్సి ఉంటుంది. ఇలా సెమిస్టర్‌ల వారీగా ఏటా రెండు సార్లు పుస్తకాలు అందజేస్తారు. 3, 4,5 వ తరగతులకు గతంలో నాలుగు పాఠ్య పుస్తకాలు, నాలుగు వర్క్ బుక్‌లు ఉండేవి. వాటితో కలిపి మొత్తం ఎనిమిది పుస్తకాలను విద్యార్థులు మోసుకెళ్లాల్సిన పరిస్థితి వచ్చేది. కానీ ఇప్పుడు మారిన విధానంలో తెలుగు - ఆంగ్లం ఒక పుస్తకంలో, గణితం - ఈవీఎస్ మరో పుస్తకంలో ఉంటాయి. వాటి వర్క్ బుక్‌లూ అలానే ముద్రించారు. అంటే మొత్తంగా కలిపి వీరికి నాలుగు పుస్తకాలే ఇప్పుడు బ్యాగ్‌లో ఉంటాయి. దాంతో చిన్నారులకు బడి సంచి బరువు తగ్గుతుందని విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు.

## సాయి గోపాల్ ఇండస్ట్రీస్‌లో భారీ అగ్ని ప్రమాదం



**పెబ్బేరు మే 5 (నిఘా న్యూస్):** పెబ్బేరు పట్టణ శివారులోని జాతీయ రహదారి పక్కన సాయిగోపాల్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం చోటుచేసుకున్న ఘటన పెబ్బేరు పట్టణంలోని జాతీయ రహదారి పక్కన ఉన్న సాయి గోపాల్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. రైస్ మిల్లులో ప్రమాదవశాత్తు మంటలు అంటుకోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సమాచారం తెలుసుకున్న కొత్తకోట ఫైర్ సిబ్బంది రైస్ మిల్లుకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అగ్ని ప్రమాదంలో భారీగా ధాన్యం సంచులు గన్నీ బ్యాగులు బూడిదయ్యాయి. ఈ మేరకు పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మధ్యవర్తులతో పోలీస్ స్టేషన్‌కు రావద్దండి

### బాధితులు నేరుగా పోలీసులను సంప్రదించాలి

### ప్రజావాణిలో జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ విజ్ఞప్తి

**నారాయణపేట, మే5 (నిఘా న్యూస్):** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్‌కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై మొదటగా ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని అనంతరం క్షేత్ర స్థాయిలో బాధితుల గ్రామాలకు వెళ్లి విచారించి తదుపరి చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఎస్పి తెలిపారు. భూతగాధలకు సంబంధించిన ఫిర్యాదులను రెవెన్యూ అధికారులతో కలిసి సమన్వయంతో పనిచేసి త్వరితగతిన కేసులను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు. ఎస్పీ ఆఫీస్‌కి, పోలీస్ స్టేషన్‌కి వచ్చే ఫిర్యాదు దారులు మధ్యవర్తులని తీసుకురావద్దని బాధితులు మాత్రమే వచ్చి ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదుకు సంబంధించిన విషయాలు తెలపాలని ఎస్పి తెలిపారు.



## జగ్గారెడ్డి అండతోనే..

# ఇసుక మాఫియా ఆగడాలు

- పగలు రాత్రి అక్రమంగా ఇసుక ఫిల్టర్లు
- రెవెన్యూ అధికారులకు లంచా లు ఇస్తున్నాం
- కలెక్టర్‌కు పిర్యాదు చేసిన మూడు గ్రామాల ప్రజలు

**సంగారెడ్డి, మే 5(నిఘా న్యూస్):** పక్రృతి సహజ సంపాదను కాపాడాలని కాంగ్రెస్ ప్రభుత్వం తగిన సూచనలను సూచిస్తుంది. జిల్లా కలెక్టర్‌తో పాటు సంబంధిత రెవేన్యూ తహసీల్దార్ ఆదేశాలను జారీ చేసింది. కానీ సంగారెడ్డి మండలం కంది ఇస్మాయిల్ ఖాన్ పేట్ లో ఇసుక మాఫియా నక్క వాగు పరిసర ప్రాంతాలలో నిత్యం ఇసుక దోపిడి జరుగుతుందనేది బహిరంగ రహస్యం. చుట్టు పక్కల బ్యాతోల్ ఛిద్రప్ప ఆరుట్ల ఇస్మాల్ ఖాన్ పేట గ్రామస్థులు పలు మార్లు జిల్లా కలెక్టర్ రెవే న్యూ తహసీల్దార్ పిర్యాదు చేసినా ఫలితం లేదని వాపోయారు. సోమవారం జిల్లా అదనపు కలెక్టర్ శరత్ గ్రీవెన్స్ సెల్‌లో పిర్యాదు చేశారు.

ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ బ్యాతోల్ ఛిద్రప్ప అరుట్ల గ్రామాల ఇసుక మాఫియా, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీ ఏమ్మెల్యే జగ్గారెడ్డి ఇసుక మాఫియాకు సహకారం చేస్తూ న్నారని అతని అండతోనే రాత్రి పగలు లేకుండా మూడు గ్రామాల్లో ఇసుక మాఫియా ఆగడాలు కంది మండలంలో చెలరేగి పోతున్నారని తెలిపారు. ఈ ఇసుక మాఫియా కు కాంగ్రెస్ నాయకులు మద్దతు మానుకోవాలని పేర్కొన్నారు. ఈ ఇసుక మాఫియా వల్లే గ్రామాల్లో బోర్లలో నీరు అడుగంటి పోతుందన్నారు. జిల్లా అధికారులు ఇసుక మాఫియా లంచాలకు అలవాటు పడి పక్రృతి సహజ సంపదను కాపాడాలని కోరారు. జిల్లా అదనపు కలెక్టర్ స్పందిచి స్థానిక తహసీల్దార్ తగిన చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. సహజ సంపదను కాపాడట కోసం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ప్రిన్సిపాల్ సెక్రటరీకి రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రులకు లేఖలు రాయనున్నామని పేర్కొన్నారు. జిల్లా రెవిన్యూ యంత్రాంగం ఇక నైనా మొద్దు నిద్రను వీడి పక్రృతి సహజ సంపదను కాపాడాలని అధికారులను కోరారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు సరికాదు

- ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి
- మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి
- కర్రెగుట్టల నుండి బలగాలను వెనక్కి రప్పించాలి
- ఆదివాసీల ప్రాణాల హననాన్ని కాపాడాలి
- ప్రజా సంఘాల నాయకులు మాదాసి సురేష్, తెలంగాణ కొమురయ్య



**హనుమకొండ, మే 5 (నిఘా న్యూస్):** మావోయిస్టులపై అమలు చేస్తున్న ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేసి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజా సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్, తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ రాష్ట్ర కార్యదర్శి తెలంగాణ కొమురయ్యలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బీసీ రాజ్యాధికార సమితి నాయకుడు మిరియాల కుమార్ ఆధ్వర్యంలో ఆత్మకూర్ తహసీల్దార్ జగన్మోహన్ రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత కొంతకాలంగా ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ విరుద్ధంగా, ప్రజాస్వామ్య వ్యతిరేకంగా అమాయకపు గిరిజనులను చంపుతున్నారని ఆరోపించారు. మావోయిస్టులతో చర్చలు జరిపేది లేదని మాట్లాడుతున్న బండి సంజయ్ వ్యాఖ్యలు హాస్యస్పదంగా ఉన్నాయని ప్రజాస్వామ్యంలో చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. మావోయిస్టులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతి చర్చలకు సిద్ధమని ప్రకటించారని కర్రెగుట్టల నుండి పోలీసు బలగాలను వెనక్కి రప్పించి శాంతి చర్చలు జరపాలని ఆదివాసీ ప్రాణాల హననాన్ని కాపాడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు మిర్యాల కుమార్, పులిచేరు పైడి,అమ్ముల అశోక్ యాదవ్,చెన్నబోయిన పవన్ యాదవ్,గడ్డం స్వామి, గుండెబోయిన మొగిలి,వెల్దండి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

- రైతులు ఆదాయాన్నిచ్చే పంటలు సాగు చేయాలి
- పంట మార్పిడితో చీడను నివారించవచ్చు
- వ్యవసాయ శాస్త్రవేత్త రుక్మిణి దేవి



**మధిర, మే 5 (నిఘా న్యూస్):** రైతులు మార్కెట్‌లో ఆదాయం వచ్చే పంటలను సాగు చేయాలని మధిర వ్యవసాయ ప్రధాన శాస్త్రవేత్త రుక్మిణి దేవి సూచించారు. సోమవారం మండలంలో ఖమ్మంపాడు రైతు వేదికలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ పరిశోధన స్థానం, మధిర ఆధ్వర్యంలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. రైతులు యూరియా వాడకం తగ్గించుకోవడం వల్ల సాగు ఖర్చు తగ్గించుకోవచ్చన్నారు. రసాయనాలు తగ్గించుకోవడం వల్ల నేలతల్లి ఆరోగ్యం కాపాడుకోవడం, పంట మార్పిడి చేయడం ద్వారా పంటలకి వచ్చే చీడపీడలు నివారించవచ్చన్నారు.రైతులు పంట సాగు ప్రారంభం నుంచి పంట కోసే వరకు ఉన్న రసీదులను భద్రపరుచుకోవాలన్నారు. పత్తిలో కంది,మిర్చిలో బంతి, వరి పంట తర్వాత వ్యర్థాలను కాల్చకుండా భూమిలో కలియదున్నుకోవాలన్నారు. మధిర ఏవో సాయి దీక్షిత్ మాట్లాడుతూ వానకాలంలో వరి తర్వాత యాసంగిలో మినుములు, పెసర, బొబ్బర్లు వంటి పంటలు వేయాలని సూచించారు.ఈ సాగు ద్వారా భూమిలో సేంద్రియ పదార్థం పెరిగి నేల ఆరోగ్యం బాగు అవుతుందన్నారు. కీటక శాస్త్రవేత్త నాగస్వాతి మాట్లాడుతూ పచ్చిరొట్ట పంట దిగుబడిలో ప్రధాన భూమిక పోషిస్తుందన్నారు.భూసారం పెంపులో దిట్ట. భూముల్లో రేగడి మట్టి పోసేకంటే, నేల స్వభావానికి అనుగుణంగా పచ్చిరొట్ట ఎరువు సాయంతో సారవంతంగా మార్చుకోవచ్చని సూచించారు. అలాగే వేసవిలో దుక్కి దున్నుకోవడం వల్ల ఉపయోగాలను వివరించారు. విత్తనాల ఎంపిక విషయంలో రైతులు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. అనంతరం అన్ని రైతు వేదికలో ఫార్మ్ రిజిస్ట్రీ రైతు నమోదు కార్యక్రమం ప్రారంభించారు.ఈ సమావేశంలో ఏఈఓ సుష్మ, రైతులు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసిన జేఏసీ



**భువనగిరి, మే 5 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జేఏసీ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌కు ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని సోమవారం మెమోరన్ ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో పాటు, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు, ఉద్యమకారుల కుటుంబానికి బస్ సౌకర్యం, వారికి నెలకు 25 వేల రూపాయల పింఛను ఇవ్వాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్ ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్, భువనగిరి మండలం అధ్యక్షులు కొండాపురం శ్రీనివాస్, అంతటి రవి.మంటి లింగయ్య, సంగిచెట్టి జనార్ధన్, గడ్డం మీది పరశురాం, గంధ మల్ల శ్రీనివాస్, చేర్యాల సుగుణమ్మ, గంధ మల్ల గోపాల్, పబ్బు స్వామి, కానుకుంట్ల పుష్ప, ఏ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లై ఓవర్ పనులను వేగవంతం చేయండి

### కేంద్ర మంత్రి గడ్కరీ ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ఉప్పల్, మే 5 (నిఘా న్యూస్):** ఉప్పల్ ఎలివేటెడ్ పనులు త్వరగా పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తేవాలనీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సోమవారం కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గట్కరీ ని అంబర్ పేట లో ఫ్లైఓవర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన కేంద్ర మంత్రికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల్లో జాప్యం జరిగిందని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఎండగట్టారు. వెంటనే ఎలివేటెడ్ కారిడార్ పనులు వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. పనులు సత్వరం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. లేకుంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు నేర్ధం భాస్కర్ గౌడ్, మేకల మధుసూదన్ రెడ్డి, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, మహేందర్ సత్యరాజ్ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అల్మాస్ గూడలో అక్రమ నిర్మాణాలపై కలెక్టర్‌కు పిర్యాదు



**బాలాపూర్, మే 5 (నిఘా న్యూస్):** బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ 26వ డివిజన్ లో అక్రమంగా నిర్మిస్తున్న భవనంపై బోయపల్లి రాఘవేందర్ రెడ్డి రంగా రెడ్డి జిల్లా కలెక్టర్ పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడ 26వ డివిజన్‌లో అల్మాస్ గూడ, గుర్రంగూడ 100ఫీట్ల మాస్టర్ ప్లాన్ రోడ్డులో రొడ్డును ఆక్రమించి, గ్రామ పంచాయతీ అనుమతి పత్రాలతో ఎదేచ్ఛగా అక్రమంగా నిర్మిస్తున్న భవనంపై కలెక్టర్ కు పిర్యాదు చేసినట్లు చెప్పారు. అదే విధంగా బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారుల అలసత్వంపై కూడా పిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్పొరేషన్‌లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై కార్పొరేషన్ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన స్పందించకపోగా, అక్రమ నిర్మాణదారులకే వత్తాసు పలుకుతూ అక్రమ నిర్మాణాలను ప్రోతహిస్తున్నట్లు ఆరోపించారు. బడంగ్పేట్ కార్పొరేషన్ ఏర్పాటు అయి దాదాపు 12 ఏళ్లు అవుతున్న, ఇంకా భవన నిర్మాణాలకు గ్రామ పంచాయతీ అనుమతులు ఎలా వస్తున్నాయని, వాటిని అధికారులు ఎలా అనుమతిస్తున్నారని ప్రశ్నించారు. అక్రమంగా నిర్మిస్తున్న భవనం తొలగించే వరకు వదిలిపెట్టేది లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అల్మాస్ గూడ 26వ డివిజన్ లో అక్రమంగా నిర్మిస్తున్న భవనంపై అధికారులు తక్షణమే స్పందించి కూలగొట్టాలని అధికారులను డిమాండ్ చేశారు.

## పునర్విభజన చట్టం 94(3) ప్రకారం...

# రాజధాని నిర్మాణం కేంద్ర ప్రభుత్వమే చేపట్టాలి

- ఉగ్రవాదం మతోన్మాదం దేశాన్ని పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలు
- కులగణనలో మండల్ కమిషన్ 40 సిఫారసులు అమలు చేయాలి
- మతం మారినంత మాత్రాన కులం మారదని సుప్రీం తీర్పుకు భిన్నంగా హైకోర్టు తీర్పు
- సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్



**కడప, మే 5 (నిఘా న్యూస్):** పొద్దుటూరు పట్టణంలోని, స్థానిక సిపిఎం పట్టణ కార్యాలయంలో పట్టణ కార్యదర్శి కే.సత్యనారాయణ అధ్యక్షతన సిపిఎం పొద్దుటూరు పట్టణ కమిటీ విస్తృత సమావేశం జరిగింది. భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్), సిపిఎం కడప జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అస్సాం రాష్ట్ర బిజెపి ప్రభుత్వం ముఖ్యమంత్రి హిమంతా బిస్వా శర్మ బహిరంగ ప్రకటనలో దేశంలోని పై మూడు వర్ణాలకు సేవలు చేయడానికే శూద్ర కులాలు ఏర్పడ్డాయని చెప్పటం సంఘ్ పరివార్ మనువాద సిద్ధాంతాన్ని అనుకరిస్తూ దేశంలో అమలు చేస్తున్నారన్న విషయం మరొక మారు బట్టబయలైందన్నారు. కులాల మధ్య విద్వేషాలను రగిలించడానికి కుట్రపూరితంగా బిజెపి ముఖ్యమంత్రులు, కేంద్ర ప్రభుత్వ క్యాబినెట్ మంత్రులు వెల్లడిస్తున్నారని వారు తెలిపారు. మండల్ కమిషన్ 40 సిఫారసులను తీసుకొని సర్వే ఫార్మేట్లు తయారు చేయాలన్నారు. కేంద్రంలో కులగణన పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయాలని, బీ.సీ.కమిషన్ల చైర్మన్లు, సామాజిక శాస్త్రవేత్తలు, ఆర్థిక నిపుణులు, రాజ్యాంగ న్యాయ నిపుణులు, ప్రధాన జాతీయ రాజకీయ పార్టీల నాయకులు సభ్యులుగా ఉండాలి అని అన్నారు. సర్వే చేసే ఏన్యూ మారేటర్లకు ప్రత్యేక శిక్షణ, మార్గదర్శకాల గైడ్ పుస్తకాలు ప్రామాణికాలు రూపొందించి తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. దళిత, గిరిజనులు చర్చిలకు, మసీదులకు, దేవాలయాలకు వెళ్ళినంత మాత్రాన కులం మారదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన విషయాన్ని మరిచి, అంటరానితనాన్ని సృజించని హైకోర్టులు అశాస్త్రీయమైన తీర్పులు ఇస్తున్నాయని వారు పేర్కొన్నారు. కాశ్మీర్ పహాల్గంలో 26 మంది పర్యాటకులపై దాడి చేసిన టెర్రరిస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సంఘటన జరిగిన కుట్ర కోణం వాస్తవాలను విచారించి దేశ ప్రజలకు నిజాలు తెలియజేయాలని వారు కోరారు. దేశం సరిహద్దుల్లో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదం, దేశంలో హిందుత్వం ప్రేరేపిత మత ఉన్మాదం రెండు సవాళ్లుగా దేశ ప్రజలు ఎదుర్కొంటున్నారన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం సెక్షన్ 94(3)లో నవ్యాంధ్రప్రదేశ్ రాజధాని నిర్మాణం బాధ్యత కేంద్ర ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు బాబు, సర్వేశ్వరమ్మ, విజయ్, సాల్మన్, శాఖా కార్యదర్శులు శేఖర్, వెంకటసుబ్బమ్మ, శ్రీను, నాగలక్ష్మి, యువజన సంఘం నాయకులు విశ్వనాథ్, డేవిడ్, సిపిఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com